# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## భగీరథునికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



2లో...



వివరాలు 2లో..

# మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

## మే నుంచి అందుబాటులోకి యాప్

## సమగ్ర సమాచారం ఒకేచోట

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పొదుపు మహిళల ఆర్థిక లావాదేవీలు మరింత పారదర్శకంగా ఉండటానికి దేశవ్యాప్తంగా కొత్తగా లోకోస్ యాప్(నేషనల్ పోర్టల్) అందుబాటులోకి తీసుకొచ్చారు. సంఘాల కార్యకలాపాల వివరాలు ఇకపై ఇందులోనే పొందుపరచనున్నారు. ఇప్పటివరకు పొదుపు సంఘాల వ్యవహారాలను రాష్ట్ర స్థాయిలో మదింపు, అనుశీలన చేసేవారు. కేంద్ర పేదరిక నిర్మూలన సంస్థ సూచన మేరకు దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో ప్రక్రియలో మార్పు వచ్చింది.







2లో..

# ఊరి చివరన డంపులు..

# రాత్రుల్లో రవాణా

**మెట్‌పల్లి – ప్రభాతవార్త :** మెట్‌పల్లి డివిజన్‌లో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతునానయి. గత కొంత కాలంగా నిశ్శబ్దంగా ఉన్న ఇసుక మాఫియా ఇటీవలి కాలంలో అక్రమ రవాణాకు పాల్పడుతూ వివాదాలకు కారణం అవుతున్నారు. ఇంతగా జరుగుతున్నప్పటికి ఇసుక మాఫియాపై ఆదికారులు చర్యలు చేపట్టకుండా మామూలుగానే తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అడ్డుకోవడంతో పాటు ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

- ఇసుక అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా సాగుతున్న వైనం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు
- బడా నేతల అండదండలే కారణమా
- ఎందుకింత అలసత్వం ప్రదర్శిస్తున్నారాని డివిజన్ ప్రజల మండిపాటు

# హరితహారం ప్లాంటేషన్‌కు పకడ్బందీ ప్రణాళిక తయారు చేయాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరం సంబంధించి హరితహారం ప్లాంటేషన్‌కు పకడ్బందీగా ప్రణాళిక తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్‌తో కలిసి హరితహారం ప్లాంటేషన్ ప్రణాళికపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.



2లో...

# సింగరేణి ఆర్జీ 2లో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

**- ఏరియా జిఎం ఎ.మనోహర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2లో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలని ఏరియా జిఎం ఎ.మనోహర్ పర్సనల్ విభాగం అధికారులకు సూచించారు.

#### వార్త కథనానికి అధికారుల స్పందన

# విచారణకు హాజరైన గురుకుల ప్రిన్సిపాల్

**మానకొండూర్, ప్రభాతవార్త :** హైదరాబాద్ లోని ఫుడ్ కమీషన్ కార్యాలయంలో గురువారం జరిగిన విచారణకు దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి హాజరైనట్లు ఫుడ్ కమీషన్ సభ్యులు తెలిపారు.



14వ పేజీలో...

# మొక్కజొన్న కొనుగోలు చేయాలని సిఎం కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఆదేశాలు

**వార్తకు కథనానికి స్పందన**

**సిఎం కెసిఆర్‌కు రైతులు కృతజ్ఞతలు**


కష్టాల్లో మొక్కజొన్న రైతులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కష్టాల్లో మొక్కజొన్న రైతులు అనే కథనం ఈ నెల 23 వార్త జాతీయ తెలుగు దిన పత్రికలో పబ్లీష్ కాగా స్పందించి సిఎం కేసిఆర్ వెంటనే రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి ఆదేశాలు జారీచేశారు.కాగా మొక్కజొన్న కొనుగోలు ప్రారంభంతో రాష్ట్రంలో ఈ యాసంగిలో 6లక్షల 50 వేల ఎకరాలలో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. సుమారు 17.37 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసినారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు లాభం చేకూరనుంది.దీంతో రైతులు సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**ప్రభుత్వం కొనుగోళ్లు ముందు ప్రారంభిస్తే రైతులకు లాభం ఉండేది**

**1.అల్లూరి మహేందర్ రెడ్డి,మాజి పిఎసిఎస్ చైర్మన్ మెట్‌పల్లి**



ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొద్ది రోజుల ముందు ప్రారంభిస్తే రైతులు నష్టపోయేవారు కాదన్నారు. ఇప్పటికే 70 శాతం మంది రైతులు మొక్కజొన్న పంటను దళారులకు విక్రయాలు జరిపారని పేర్కొన్నారు. మొదట 40 శాతం మంది రైతులు రూపాయలు 2200 నుండి 2000 వరకు అమ్ముకున్నారని, ఇంకో 30 శాతం రైతులు రూపాయలు 1900 నుండి 1750 వరకు అమ్ముకున్నారని పేర్కొన్నారు. ఇంకో 30 శాతం మంది రైతులు పంటను విక్రయాలు జరుపలేదని వారికి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర 1962 నిర్ణయిందని దీంతో కొందరి రైతులకు లాభం చేకురుతుందన్నారు.

**ముందు ప్రారంభిస్తే బాగుండేది.. సన్న చిన్నకారు రైతులు మొక్కజొన్న విక్రయాలు జరిపినారు**

**ఇప్పటికైన మొక్కజొన్న పంట మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నందుకు సిఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు**



2.ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, రైతు భూపతిపూర్ రైతులు మొక్కజొన్న పంటను ఇప్పటికే సన్న చిన్నకారు రైతులు ఇంటి వద్ద నిల్వ చేసుకుందామంటే స్థలం లేనందున, పెరట్లో, కల్లాల్లో ఉంచుదామంటే వడగళ్ల వాన, వర్షాలతో నిల్వ చేయలేకపోయారని, తక్కువ రేటుకే దళారులకే కొనుగోలు చేశారన్నారు.ప్రభుత్వం కొద్దిరోజుల ముందే ప్రారంభించి ఉంటే రైతులకు కొంత లాభం చేకూరేదని,సన్న చిన్నకారు రైతులు విక్రయాలు చేశారని,కొద్దిమంది రైతులు నిల్వ ఉంచుకున్నారని ఇప్పటికైనా సిఎం కెసిఆర్ స్పందించి మొక్కజొన్న మద్దతు ధరతో కొనుగోలు చేయడంపై ధన్యవాదాలు తెలుపుతున్నాను.

# ఊరి చివర డంపులు.. రాత్రుల్లో రవాణా

మొదటి పేజి తురువాయి..

ఇప్పటికైనా ఉన్నతాధికారులు అడ్డుకోవడంతో పాటు ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**ఆగని ఇసుక అక్రమ రవాణా...:** డివిజన్‌లో ఇసుకాసురులు రోజురోజుకు పెట్రెగిపోతున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో రవాణా చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా చేస్తే క్షమించబోమని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే పిడి యాక్ట్ సైతం నమోదు చేస్తామని హెచ్చరిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని నియమ, నిబంధనలు విధించిన ఇసుక అక్రమ రవాణా మాత్రం అగడం లేదు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీల్లో తరలిస్తూ ఇసుకాసురులు కాసులు దండుకుంటున్నారు. మెట్‌పల్లి డివిజన్‌లోని మల్లాపూర్ మండలంలోని వాల్గొండ, వెంపల్లి, ఒబులాపూర్, గొర్రెపల్లి, వెంపల్లి, వెంకట్రావుపేట్, మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, జగ్గాసాగర్, కొండ్రికర్ల, వెంపేట్, ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి, కోమటికొండాపూర్, వేములకుర్తి, యామాపూర్‌లలో అర్ధరాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులకు 'మామూలు' ముట్టజెప్పడంతో



ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారాని విమర్శలు వస్తున్నాయి. గోదావరి పరివాహ ప్రాంతాల్లో ఇసుక తోడేస్తూ ఉన్నప్పటికి ఆధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారాని ప్రజలు మండిపడుతున్నారు. ఇసుక అనుమతులు లేకపోయినా ఇసుక రవాణా కొనసాగడంపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారాని ప్రశ్నిస్తున్నారు.

# భగీరధునికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

మొదటి పేజి తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** గంగను దివి నుండి భువికి తీసుకురావడం కొరకు కృషి చేసిన భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికకంగా నిర్వహించడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలలో పాల్గొని భగీరధుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్(శిక్షణ) నవీన్ నికోలస్, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజమనోహర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హరితహారం ప్లాంటేషన్‌కు పకడ్బందీ ప్రణాళిక తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సంవత్సరంలో నీటి పారుదల శాఖ పరిధిలో అధిక శ్రద్ధ వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గత సమావేశంలోచర్చించిన విధంగా మండలాల వారీగా వారం రోజుల పాటు ప్లాంటేషన్‌కు అనుకూలంగా గుర్తించిన నీటి పారుదల శాఖ భూములు, కాల్వల వివరాలను కలెక్టర్ మండలాలవారీగా సమీక్షించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, డిఆర్‌డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈఈలు, డిఈలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు లోకోస్ సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

**ప్రత్యేక శిక్షణ..** యాప్‌పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి అదనపు డిఆర్‌డిఓ, సిబిఓ ఆడిటర్ల, డిపిఎం సంస్థాగత వ్యవహారాలు చూపే అధికారులకు హైదరాబాద్ రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. వీరు మండలాల వారీగా తర్ఫీదు ఇస్తున్నారు. ఈనెలాఖరు నాటికి పూర్తిచేసి, మే నుంచి సంఘ సభ్యుల వివరాలను లోకోస్ యాప్‌లో నమోదు చేయడానికి కసరత్తు చేస్తున్నారు.

**పారదర్శకత పెంచాలే...** పొదుపు సంఘాల వివరాలు, ఆర్థిక వ్యవహారాలను ఇది వరకు విఓఎలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) నిర్వహించేవారు. ఒక్కో సంఘానికి ఒక్కొక్కరిని నియమించారు. వీరు సెర్ప్‌కు జవాబుదారీ ఉంటారు. విఓఏ కూడా సదరు సంఘంలో సభ్యురాలే కావడంతో పారదర్శకత లోపిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెర్ప్ ఉద్యోగినే జవాబుదారీగా చేసే పారదర్శకత పెరగడంతో పాటు సంఘాల పనితీరులో మెరుగైన ఫలితాలు ఉంటాయంటున్నారు.

**గతంలో వేర్వేరుగా..** సంఘాల పనితీరు, ఆర్థిక లావాదేవీలు, ఇతర వివరాల నమోదుకు ఒక్కో రకం యాప్‌లో నమోదు చేసేవారు. ఇకపై అన్ని వివరాలను లోకోస్‌లోనే నమోదు చేయనున్నారు. పొదుపు సంఘాల్లో మహిళలు చేరినప్పుడు వారి ఆర్థిక స్థితిగతులు, తీసుకున్న అప్పులు, చెల్లించిన వడ్డీలు, సంఘ సభ్యత్వం తీసుకున్న తర్వాత ఆర్థికాభివృద్ధి, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, చెల్లించిన వాయిదాలు, కుటుంబ ఆర్థికస్థితి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, కొనసాగిస్తున్న వ్యాపారం, లాభాలవంటి వివరాలు ఇందులో ఉంటాయి. ఒక్కో సభ్యురాలికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో ఉంటుంది.

**వివరాలు పొందుపరుచుతాం..** మహిళా సంఘాల సమాచారాన్ని లోకోస్ యాప్‌లో పొందుపర్చనున్నాం. హైదరాబాద్‌లో శిక్షణ పొందినవారు ప్రస్తుతం జిల్లాలో తర్ఫీదు ఇస్తున్నారు. యాప్‌లో మహిళల అన్ని వివరాలు నమోదవుతాయి.

# సింగరేణి ఆర్జీ 2లో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం పర్సనల విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్‌పా ఎన్.బలరాం తెలిపిన విధంగా ఆర్జీ 2 ఏరియాలో పెండింగ్‌లో ఉన్న కోర్టులు కేసులు, సిఎంపిఎఫ్, హెచ్‌బిఎల్‌ఆర్ఎస్, మెడికల్ కార్డ్సు, క్యాంటీన్లను రెగ్యూలర్‌గా తనిఖీ చేస్తుండాలని, నాణ్యమైన ఆహారం అందించాలని, క్వార్టర్ల కేటాయింపుపై కౌన్సెలింగ్‌ను నెలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరిపి ప్రతిపాదించాలని అన్నారు. నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, ఏరియాలో కార్మికుల బ్యాంకు ఖాతాలను కార్పొరేట్ శాలరీ ప్యాకేజీగా మార్చేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. సమావేశంలో వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, వకీలుపల్లి గని మెనేజర్ రవి కిరణ్, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, వేణుగోపాల్, వంశీధర్, సంక్షేమాధికారులు ఓంకారి బాబు, సురేందర్ తదితరులున్నారు.



# బిఆర్ఎస్ ప్లీనరికి హాజరైన ఎంపీ రవిచంద్ర

**ప్రసాదాన్ని అందించిన ఎంపీ రవిచంద్ర**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** బీర్ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగిన ప్లీనరీకి రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. ఆయన బుదవారం తెల్లవారు జామున తన ధర్మపత్ని విజయలక్ష్మితో కలిసి కలియుగ ఇష్టదైవం అయినా తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రాగానే నేరుగా ప్లీనరి సమావేశం జరిగే తెలంగాణ భవన్‌కు చేరుకొని బిఆర్ఎస్ అద్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఎంపి రవి చంద్రకలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.

# రైతు నాయకుడు సీఎం కేసీఆర్

**నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు**

*ఐనవోలు ప్రభాతవార్త ఎప్రిల్ 27:*

రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు నాయకుడిగా సీఎం కేసీఆర్ నిలిచారని నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు కొనియాడారు. గురువారం మండ లంలోని ఉడుతగూడెం, గర్మిళ్లపల్లి, కక్కిరాలపల్లి గ్రామాల్లో నందనం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా రై తు సంక్షేమానికి, అ భివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తూ దేశానికే ఆదర్శంగా తెలంగాను నిలిపారన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సర్పంచులు ఆరోగ్యం, మల్లిక, రమేష్, ఉప సర్పంచ్ ప్రకాష్, ప్రతాప్ రెడ్డి తదితరులున్నారు.

# పరిపక్వత లేని నాయకుడు కౌశిక్ రెడ్డి

**- కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన బుద్ధి చెబుతాం**

**- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పత్తి కృష్ణా రెడ్డి**

జమ్మికుంట, ప్రభాతవార్త.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరిపక్వత లేని నాయకుడని, కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు ఇష్టానుసారంగా అవాకులు, చెవాకులు పేలితే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పత్తి కృష్ణా రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సందర్భంగా అత్యుత్సహం ప్రదర్శిస్తూ ఇతర పార్టీలను, ఇతర పార్టీల నాయకులను దుర్భాషలాడుతూ ఎవరైతే నాకేంటి అన్న చందంగా పిచ్చి ప్రేలాపనలు పేలుస్తున్నాడని, కౌశిక్ రెడ్డి మాట తీరు మార్చుకోకపోతే దేహశుద్ధి తప్పదని ఘాటుగా దుయ్యబట్టారు.

బాల్ బచ్చాగాడు కౌశిక్ రెడ్డి

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చిన్న పిల్లల మనస్తత్వంతో బాల్ బచ్చాగాడి లెక్క వ్యవహరిస్తున్నాడని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ సొంత జాగిరి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడని, కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించిన సంగతి మర్చిపోయి తానే ప్రభుత్వం అన్నట్లుగా విర్రవీగడం ఎంత వరకు సమంజసమో కౌశిక్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏం మొహం పెట్టుకొని ఎమ్మెల్యేగా పోటీ చేస్తావో తేల్చుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దయాదాక్షిన్యాలతో ఎమ్మెల్సీ పదవీ కట్టబెడితే నేడు కౌశిక్ రెడ్డి ప్రజల ఓట్లతో గెలిచినట్లు విర్రవీగుతున్నాడని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి పోటీ చేస్తే ఎమ్మెల్యే కాదు కదా వార్డు మెంబర్‌గా కూడా గెలవడని తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ప్రజాధానాన్ని వృథా చేస్తూ ముందొక పోలీస్ ఎస్కార్ట్ వాహనం, వెనుక ఒక పోలీస్ ఎస్కార్ట్ వాహనాన్ని ఉంచాలంటూ పోలీసులకు ఒక నియంతల హుకూం జారీ చేయడం



విడ్డూరకరమని, ఇకనైనా కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరుపున తగిన బుద్ధి చెబుతామని తీవ్రంగా హెచ్చరించారు.

అన్నదాతలు ఆగమవుతుంటే బిఆర్ఎస్ సంబురాల !?

అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నీట మునిగి అన్నదాతలు ఆగమవుతుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావం అంటూ సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని, రాష్ట్ర ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రైతులకు ప్రకటించిన పంట నష్టపరిహారం వెంటనే చెల్లించి ప్రభుత్వ ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఐకెపి సెంటర్లలో, మార్కెట్ యార్డులలో రైతులకు కావాల్సిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని, లేని యెడల రైతులను కలిసి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పటి వరకు పూర్తయిన వాటిని వెంటనే అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం పూనుకోవడం దురదృష్టకరమని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పూదరి రేణుక, శివ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సజ్జు, ఎన్ఎస్‌యుఐ సెక్రటరీ డిస్ట్రిక్ట్ ఇమ్రాన్, హుజూరాబాద్ నియోజక వర్గ సీనియర్ నాయకులు మేకల తిరుపతి, వినోద్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సుంకరి రమేష్, ఎండి.సలీం, చిట్యాల శంకర్, మంద అశోక్, మేకల సురేష్, పింగిలి రాకేష్, మూడెత్తుల మల్లేశం, గంగారం మహేష్, చంచల శ్రీనివాస్, ముద్దమల రవి తదితరులున్నారు.

## కుక్కల బెడద నివారించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఫిర్యాదు చేసిన వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీరఘు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ పరిధిలో గల కుక్కల బెడద,మిషన్ భగీరథ పనులపైన సమస్యలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు పిర్యాదు చేశారు.జగిత్యాల పట్టణంలో గల కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతుందని,గతంలో కమీషనర్‌కు,మీ దృష్టికి తీసుకురావడం కొరకు ఎన్నోమార్లు దరఖాస్తు ఇచ్చిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని,దీంతో ప్రజలు సాయంత్రం అయిందంటే రోడ్డు మీద నడిచే పరిస్థితులు లేవని,చిన్నపిల్లలను బయట ఆడుకోవడానికి పంపించే పరిస్థితులు లేవు.పిల్లలకు సెలవులు వచ్చిన ఆడుకునే పరిస్థితులు లేవని,వెంటనే కుక్కలను తరలించే చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.అలాగే మిషన్ భగీరథ పైపులైన్లు కొరకు తవ్విపైపులు వేసి గుంతలు సిసి చేయాల్సిన అధికారులు కనీసం ఎన్నిసార్లు చెప్పిన చేస్తామని చెప్పడం తప్ప చేసే పరిస్థితులు లేవన్నారు.గతంలో చాలా సార్లు ఈ అంశం గురించి మీదృష్టికి తీసుకురావడం జరిగిందని,ధరఖాస్తులు ఇచ్చిన చర్యలు శూన్యం,ఈ మధ్య ఇంటర్ నెట్ కొరకు పోల్స్ వేయడం జరుగుతుందని అన్నారు.ఇరుకైన గల్లీలలో మున్సిపల్ అధికారులు సూచనల మేరకు చేయాల్సిన పనులు వాళ్ల ఇష్టారాజ్యంగా తవ్వుతూ మూలల మీద సందులలో వేయడం వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని,వీరికి మున్సిపల్ అధికారులు లేదా వార్డు అధికారి,వార్డు కౌన్సిలర్ సూచనల మేరకు పోల్స్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని,మిషన్ భగీరథ పైపులైన్లు పూర్తిస్థాయిలో వేసి వెంటనే కనెక్షన్లు ఇచ్చి సిసి ప్యాచ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు లక్కీడ్రా పద్దతిలో ఎంపిక చేయాలి

**ఎంపిడీఓకు వినతి పత్రం అందజేసిన మైనార్టీ సెల్ అధ్యక్షుడు**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో మైనారిటీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ అన్నారు. 2022-23 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మైనార్టీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు లక్కీ డ్రా పద్ధతి ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని, ఇతర మండలాల్లో కూడా ఇదే పద్ధతిన ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలుపుతూ గురువారం రోజున ఎంపిడీఓ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. లబ్దిదారుల ఎంపిక పైరవీలకు తావు లేకుండా ప్రజా ప్రతినిధుల సిఫారసుకు అవకాశం ఇవ్వకుండా ఎంపిక చేయాలని, ఒకవేళ అనర్హులకు రుణ మంజూరి ఇస్తే మాత్రం ఆందోళన తప్పదని వారు అంటున్నారు. ఇందులో మైనార్టీ సంఘ నాయకులు పాల్గొన్నారు.




## నాగిరెడ్డిపూర్‌లో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్

*గంగాధర ప్రభాతవార్త:*

గంగాధర మండలం నాగిరెడ్డిపూర్‌లో ఐకెపి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పంజాల లక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకుని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు గంగాధర భాగ్యలక్ష్మి, విడిసి చైర్మెన్ పంజాల ఆంజనేయులు, ఉపసర్పంచ్ గాండ్ల మహేష్, వార్డు సభ్యులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులు పాల్గొన్నారు. 3.



## నేరాలు-దారుణాలు



## మద్యానికై బానిసై వ్యక్తి మృతి

**ఆత్మహత్యనా.. సాధారణ మరణమా.?**

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని రాంనగర్ కాలనీలో నివాసముంటున్న కొత్తపల్లి అశోక్ (35)అనే యువకుడు మద్యానికై బానిసై మృతి చెందిన సంఘటన



గురువారం చోటు చేసుకుంది..? భార్య నాగరాణి వివరాల ప్రకారం అశోక్ గత కొన్ని రోజులుగా తనతో ఉండడం లేదని, మద్యానికి బానిసై తనను తన పిల్లలను కొట్టేవాడని, భర్త పెట్టే బాధలు తట్టుకోలేక తల్లిగారింటికి వెళ్లి పోయినట్లు తెలిపింది. ఈ క్రమంలో అశోక్ ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో స్థానికుల పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఇంట్లో పరిశీలించగా, అశోక్ అనే యువకుడు గత 4నుండి 5రోజుల క్రితం మృతి చెందినట్లు ఉంటాడని అంచనా వేస్తున్నారు. మృతుని భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అశోక్ మృతదేహం అనుమానస్పద స్థితిలో పడి ఉండడాన్ని చూసి మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డడా, సాధారణంగా మరణించడా అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామడుగులో బాలుడి కిడ్నాప్ కలకలం

**-బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**

**- కేసు నమోదు**

**రామడుగు ప్రభాతవార్త:** అభం శుభం తెలియని బాలుడి కిడ్నాప్ చేసి ఆటోలో పారిపోతున్న మహిళను గ్రామస్తులు పట్టుకుని దేహశుద్ధి చేసి స్థానిక పోలీసులకు అప్పగించిన సంఘటన మండలంలో సంచలన సృష్టించింది. వివరాల మేరకు రేకుర్తి పట్టణానికి చెందిన వానరాశి రేణుక వెంకటేష్ దంపతుల కుమారుడు వానరాశి రాంప్రసాద్ మూడు సంవత్సరాలు గురువారం మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన బంధువుల ఇంటికి వచ్చారు. ఈ నేపథ్యంలో వారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతుండగా బాలుడు రాంప్రసాద్ ఆడుకుంటూ రోడ్డుపైకి రాగా ఆటోలో కరీంనగర్ వెళ్తున్న జెల్లా శిరిషా ఇదే అదునుగా బావించి ఆ బాలుడు తమ బాలుడే అని చెప్పి ఆటోలో తీసుకుని పారిపోయే ప్రయత్నం చేసింది. కుటుంబ సభ్యులు బాలుడు కనిపించకపోవడంతో ఆందోళనకు గురై రోడ్డుపైకి వచ్చి ఆరా తీయగా అటుగా కారులో వెళ్తున్న ఒక వ్యక్తి బంధువులు ఆటోను వెంబడించగా వెంకటగిరి రైల్వేట్రాక్ వ ద్ద జెల్లా రేణుక కిడ్నాప్ చేసి సంచిలో వేసుకుని పారిపోతున్నట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని బాదిత కుటుంబ సభ్యులకు బాలుడిని సురక్షితంగా అప్పగించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జెల్లా శిరిష (35) పై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## పట్టణంలో భక్తులను ఆకట్టుకుంటున్న తిగుళ్ల విషు శర్మ శివపురాణం ప్రవచనాలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

స్థానిక శుభమస్తు గార్డెన్‌లో వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విశుషర్మచే కొనసాగుతున్న శివపురాణం ప్రవచనాలు నాలుగో రోజుకు చేరాయి.ఈ పురాణం శ్రవనం చేయడానికి పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి భక్తులు,అధిక సంఖ్యలో మహి ళలు రోజురోజుకు పురాణం వినడానికి వచ్చే సంఖ్య పెరు గుతుంది. గురువారం ప్రత్యేకంగా వేదిక ముందు శివలింగాన్ని అలం కరించి,అభిషేకాలు చేయి ంచారు.కార్యక్రమ నిర్వాహకులు వుటూరి అశోక్ బాబు-రమాదేవి, దంపతులు భక్తులకు



పూటకో విధమైన అల్పాహారాన్ని అందిసు _న్నారు.గురువారం విషుశర్మ సుబ్రహ్మణ్య స్వామి జననం, తారకాసుర సంవదం,గణేష్ ఆవిర్భావం,కదంబాసుర వధ,గణేశ వివాహం ,త్రిపురాసుల తపస్సు ,త్రిపురాసుర వరప్రధానం,త్రిపుర సంహారం, ఘట్టాలను హృదయాలకు హత్తుకునే విధంగా ప్రవచనం గావించారు.

## ఓపెన్ హౌజ్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అల్లమయ్య గుట్ట ఏరియాలో చైల్డ్ లైన్ 1098ఓపెన్ హౌజ్ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్



కమిటీ శ్రీనివాస్, 1098జిల్లా కోఆర్డినేటర్ కదారి శ్రవణ్‌లు మాట్లాడుతూ పిల్లలను తమను తాము ఎలా రక్షించుకోవాలని, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు గురించి వివరించామన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు, అనాథ పిల్లలు, లైంగిక వేదింపులకు గురైన పిల్లల హక్కులు, విధుల గురించి అవగాహన కల్పించామన్నారు. 0-18సంవత్సరాల లోపు బాల కార్మికులు, అనాథ పిల్లలు, లైంగిక వేదింపులకు గురైన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు ఎక్కడ కనిపించి చైల్డ్ లైన్ జాతీయ స్థాయిలో పనిచేయు ఉచిత ఫోన్ నెంబర్ 1098కు తెలియజేయాలని సూచించారు. అనంతరం చైల్డ్‌లైన్ 1098పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, టీం సభ్యులు రజిత, మానస, అంగన్‌వాడీలు సరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని హౌజ్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

కోరుట్ల, ప్రభాతవార్త

జగిత్యాల వెల్గటూర్ మండలం పాసిగామలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి అన్నారు. ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టి కాలుష్య కారకమైన ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కమీషన్లకు ఆశపడి కార్పోరేట్లకు కొమ్ము కాస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైతుల ఆందోళనకు మద్దతు పలికేందుకు వెల్గటూర్ మండలం పాసిగామ గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నామన్నారు.



## పడిపోయిన బ్యాగ్ అప్పగింత

కోరుట్ల, ప్రభాతవార్త

ఓ ఆర్టీసీ ప్రయాణీకుని చిన్న చేతి బ్యాగు బస్సులో పోగోట్టుకోగా అట్టి పర్సును కోరుట్ల డిపోకు చెందిన డ్రైవర్, కండక్టర్‌లు డిపో మేనేజర్‌కు అప్పగించగా, అట్టి వ్యక్తి ఫోన్ చేసి పర్సును అప్పగించిన సంఘటన గురువారం జరిగింది. ఆర్టీసీ బస్సు టీఎస్ 21జెడ్0106 విజయామూర్ నుండి కోరుట్లకు బయలుదేరి వస్తుండగా ఓ ప్రయాణీకుడు జేబీఎస్‌లో బస్సు ఎక్కి జగిత్యాల వరకు వచ్చాడు. జగిత్యాలలో దిగే క్రమంలో ఆ బ్యాగ్‌ను మర్చిపోగా అట్టి బ్యాగ్‌ను గుర్తించిన డ్రైవర్, కండక్టర్‌లు తిరుపతి, లక్ష్మణ్‌లు ట్రాఫిక్ సూపరెండెంట్‌కు అప్పగించారు. ఆ బ్యాగ్‌లో ఉన్న ఆధారాలతో ప్రయాణీకునికి ఫోన్ చేసి రమ్మని డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసూన్న ఆధ్వర్యంలో అప్పగించారు. ప్రయాణీకుడు స్వీపతి సత్యన్న మాట్లాడుతూ తనది దస్తురాబాద్ మండలం పెర్కపల్లి గ్రామమని తన బ్యాగ్‌లో పాస్‌పోర్ట్, 2సెల్‌ఫోన్‌లు, 10తులాల బంగారం ఉందని, నా బ్యాగ్ నాకు అప్పగించిన డ్రైవర్, కండక్టర్‌కు, ఆర్టీసీ సిబ్బందికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరెండెంట్ వెంకటేశం, సీఆర్‌సీ రామ్మోహన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## స్కానింగ్ సెంటర్‌లలో లింగ నిర్ధారణపై తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని విజయ ఆసుపత్రి, లక్ష్మిశ్రీనివాస స్కానింగ్ సెంటర్‌లలో ఆరోగ్య శాఖ సిబ్బంది లింగ నిర్ధారణపై తనిఖీ నిర్వహించారు. గర్భస్థ పూర్వ, గర్భస్థ



లింగ నిర్ధారణ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని, ఏదైనా స్కానింగ్ సెంటర్ కానీ, నర్సింగ్ హోమ్ గానీ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు రుజువైతే, నిర్వహించిన వారికి, ప్రోత్సహించిన వారికి 50వేల రూపాయలు జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిమో ఎస్.వెంకటేశ్వర్లు, డిపి హెచ్ఎన్ఓ ఐఎస్.దొరకమ్మ, స్టాటిస్టికల్ ఆఫీసర్‌లు బి.సాలమ్మ తదితరులున్నారు.

## కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి

### నాయకులు డా.ముదుగంటి శైలేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల



నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకులు డా.ఎడమల శైలేందర్‌రెడ్డి పాల్గొన్నారు.కర్ణాటక రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,కర్ణాటక రాష్ట్ర ఎలక్షన్స్ ఇంచార్జ్,బిజెపి కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడ్యూరప్ప కుమారుడు విజయేంద్ర యడ్యూరప్పతో కలిసి ఎన్నికలలో తనకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.80 వేలు నష్టపరిహారం చెల్లించాలని,వరి,మొక్కజొన్న,నువ్వులు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,జిల్లా కోశాధికారి సుంకెట దశరథరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు ఉమేష్,మండల ప్రధాన కార్యదర్శి పొట్టవర్తిని భరత్,మండల యువ మోర్చా అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్ని నర్సింహారెడ్డి,దళిత మోర్చా అధ్యక్షురాలు తరాల మహేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పడిగెల మైపాల్,కొడిపెల్లి విష్ణువర్ధన్,బుర్ర ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని తిమ్మయ్యపల్లె గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని



ఎంపీపీ తోట నారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం వద్ద సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కేంద్రాన్ని ధన్యాని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసీ చైర్మెన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి,సర్పంచ్ రాజరెడ్డి,ఎపిఎం ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ సబ్ యూనిట్ పొందిన లిటిల్ జీనియస్ పాఠశాల

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని లిటిల్ జీనియస్ ఉన్నత పాఠశాలకు ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటుకు అనుమతి లభించింది. ఈ మేరకు కల్నల్ వివేక్ షీల్ ఎన్‌సీసీ డైరెక్టర్ లేఖను పంపించగా, జిల్లాలోని ఎన్‌సీసీ ఏర్పాటు కానున్న ఏకైక పాఠశాలగా రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తికి ఎన్‌సీసీ ఉపయోగపడుతుందని, ఎన్‌సీసీ విద్యార్థులకు ఉన్నత చదువుల్లో, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ రాధకృష్ణ, వినోద, డైరెక్టర్ రాజు, అకాడమిక్ అడ్వైజర్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన పానుగంటి అరుణ్ అనే



యువకుడు ఇటీవల మృతి చెందాడు. కాగా ఆయన కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్యలు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట సర్పంచ్‌లు గడీల గంగాప్రసాద్, ఎంజి.రెడ్డి, ఎంపీటీసీ రమేష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్క సంజీవ్, ఉప సర్పంచ్, నాయకులు శ్రీనివాస్, జలేందర్, జనార్దన్,మహేష్, రాజేష్, ఆదిరెడ్డి, అజయ్, శశి, వినోద్, జలేందర్, ప్రసాద్, రాజు, ప్రతాప్‌రెడ్డి, ప్రశాంత్, సాగర్, సతీష్, సంజీవ్, అరుణ్, శ్రీనివాస్, అనీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల తనిఖీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని పలు కిరాణ దుకణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీల్లో మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ ఆదేశాల మేరకు గురువారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిషేదిక ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. అనంతరం బట్ట సంచులపై అవగాహన కల్పించి, వినియోగదారులకు బట్ట సంచులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సీఓ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సర్పంచ్ కందుకూరి పద్మ-రవీంధర్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అంగన్వాడీ కేంద్రం యొక్క ప్రాముఖ్యత పిల్లల జీవితంలో మొదట ఆరు సంవత్సరాలు చాలా కీలకమైనవి ఈ దశ పిల్లలకు అందించే ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్తు సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని ఈ దశ పిల్లలను ఇతర పిల్లల కంటే పెరుగుదల వికాసం ఎంతో



వేగంగా ఉంటుందని, బిడ్డ ఆడుకోవడానికి ఇతరులతో, పరిసరాలతో సత్సంబంధాలు కలిగి ఉంటారని శారీరక సాంఘీక ఉద్వేగ భాష మేధో వికాసం సృజనాత్మక మొదలైన వాటికి గట్టి పునాది ఏర్పడుతుందని తల్లులకు వివరించారు. పూర్వ ప్రాథమిక విద్య ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడవడం జరుగు తుందని నర్సరీ, ఎల్కెజి, యూకేజి గూర్చి తల్లులకు చెప్పడం జరిగింది. సంవత్సరంలో మూడు సార్లు జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ కందు కూరి పద్మ- రవీంధర్, ఉప సర్పంచ్ నక్క యేసయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్స్ విజయ, నర్మద, గంగాభవాని, ఐకెపి సిఎలు వాణి, సులోచన, ఆశావర్కర్స్ స్వప్న, పిల్లల తల్లిదండ్రులు, ఆయాలు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్నా

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన జంగ హన్మంత్ చిన్న కూతురు జంగ మనీష కొద్ది రోజుల క్రితం గుండె సంబంధిత వ్యాధితో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, ఆ కుటుంబానికి మేమున్నామంటూ సింగపూర్ నుండి సిరవేణి తిరుపతి, కట్ట పెద్దులు, బోయపోతు మహిపాల్, వూట్కూరి నవీన్ రెడ్డి, సమ్మెట రాజు, మన్నే రాకేష్‌లు చంద రూపకంగా రూ.10 వేలు జమచేసి జంగ మనీష తల్లి జంగ రాజేశ్వరికి అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్యాక్స్ డైరెక్టర్ కొలగాని జలేంధర్ మాట్లాడుతూ సింగపూర్‌లో స్థిరపడ్డ యువకులు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాళ్ల రమేష్, సిరవేణి తిరుపతి, సమ్మెట రాజు, సిరవేని రవి, కాసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే సెలబ్రేషన్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం, గంగాదేవిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆదేశాల మేరకు అన్యువల్ డే సెలబ్రేషన్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ స్వప్న మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యత గూర్చి తల్లులకు వివరించారు. మంచి అలవాట్లు, నేను నా పరిసరాలు, సంసిద్ధత, ఆటలు, పాటలు, కథలు, సృజనాత్మక కార్యక్రమాలు, సంస్కృతిక కార్యక్రమాలు పిల్లలతో చేపించాలని, ప్రత్యక్షంగా తల్లులకు చూపించి వారికి దాని యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. పిల్లల అభివృద్ధి పుస్తకం అసెస్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. పిల్లల అభివృద్ధి పుస్తకంలో వారు చేసిన కార్యక్రమాలపై శారీరక సామాజిక వ్యక్తిగత భావోద్వేగ మేధో వికాసం, భాషాభివృద్ధి, బడికి సంసిద్ధత అనే కార్యక్రమాలపై వారిక ఏప్రిల్ నెలలో ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హనుమండ్ల స్వప్న, ఊట్కూరి రమాదేవి, పులి జలజ, సింగిరెడ్డి రమ, పిల్లలు, తల్లులు, పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామంలో తిరుమలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను సర్పంచ్ డబ్బు రాధగౌతమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణరావు, తిర్మలాపూర్ సింగిల్ విండో అధ్యక్షులు పోలు రాజేంధర్, కొడిమ్యాల సింగిల్ విండో అధ్యక్షులు మేన్నేని రాజనర్సింగారావు, ఉప సర్పంచ్ మహిపాల్, సహకార సంఘం డైరెక్టర్లు, సిఎ ఖుర్షీద్, లింగయ్య, సిబ్బంది సంజీవరెడ్డి, పవన్, జాన్, రైతులు రాజిరెడ్డి, జనార్ధనరెడ్డి, నర్సయ్య, రాధ తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట గ్రామంలో కంటి వెలుగు ముగింపు కార్యక్రమం

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో కంటి



వెలుగు కార్యక్రమం ముగింపు జరిగింది. ఇందుకు సహకరించిన గ్రామ ప్రజలు ఎంపిటిసి జాడి సుమలత, గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గం లక్ష్మితిరుపతి, ఉప సర్పంచ్ పల్లికొండ రాజయ్య, కార్యవర్గం కట్ట శ్రీకాంత్‌చారి, ఎలుక అంజయ్య, అల్లం ఆరేళ్ల మహేష్, దర్శనాల రాకేష్, మంజుల పుష్పలత, ముచ్చర్ల కుమారస్వామి, పాలికొండ రాజేష్, దర్శనాల నరేష్, వైద్య సిబ్బందిని కరోనా కష్ట సమయంలో చేసిన సేవలకు గాను వైద్య సిబ్బంది శాలువాతో ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది పిఎచ్‌సి అంబారిపేట సిబ్బంది, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ లవకుమార్, క్యాంపు మెడికల్ ఆఫీసర్. డాక్టర్ స్వప్న, సూపర్వైజర్ రమణవల్లి, ఎఎన్ఎంఎస్ చంద్రకళ, లావణ్య, బుచ్చమ్మ, విజయలక్ష్మి, సునీత, వినోద, ఆప్తమెట్రిస్ట్, శోభారాణి, డిఈవో ప్రశాంత్, హెచ్ఎ శ్రీనివాస్, ఆశ డి విజయ, ఎస్. లక్ష్మి, జి. విజయ, జె. లక్ష్మి వీరందరికీ శాలువాతో సత్కరించారు.

## ఇంటర్ విద్యార్థులకు జాబ్ మేళా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఇంటర్ విద్యార్థులకు హెచ్‌సిఎల్ టెక్‌బీ కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 29 ఏప్రిల్ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్‌బీ ప్రోగ్రామ్ కొరకు మార్చి 2022, మార్చి 2023లో ఎంపిసి, ఎంఈసిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 29 ఏప్రిల్ 2023 రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కాలేజి(బాలికలు) జగిత్యాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా డిఐఈవో నారాయణ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలో మార్చి 2022, మార్చి 2023 లో ఎంపిసి, ఎంఈసిలో 75 శాతం ఓవరాల్, 60 శాతం మార్కులు మాథ్యమాటిక్స్‌లో పొందిన అర్హులైన అభ్యర్థులు 1.10వ తరగతి పాస్ సర్టిఫికేట్ జిరాక్స్, 2. ఇంటర్మీడియట్ 2023 వారు అయితే ఫస్ట్ ఇయర్ జిరాక్స్, 3. ఆధార్‌కార్డు జిరాక్స్, 4. ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటో, 5. ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు హెచ్‌సిఎల్ ప్రతినిధి సెల్‌ఫోన్ నెం. 7569177071, 8523848344 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## సింగరేణి పురోభివృద్ధికి కృషి చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణిలో నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తూ కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌సూచించారు. ఆర్జీ 1 ఏరియా 23 మందికి యాజమాన్యం నుంచి కారుణ్య నియామకపు ఉత్తర్వులు జారీ కాగా, గురువారం జిఎం చింతల శ్రీనివాస్ డిపెండెంట్లకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో 1339 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందించటం జరిగిందని, 114 మంది ఎల్ఎస్‌పి, 13 మంది ఎంఎంసి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ 23 మందిలో ముగ్గురు మహిళలు, 20 మంది పురుషులున్నారని తెలిపారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ పిఓ దేవాచారి తదితరులున్నారు.

## శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖనిలోని సగర సంఘ భవనంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంత్యుత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు, గోదావరిఖని అధ్యక్షులు కనుకుల మొండయ్య పాల్గొని భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జయంతి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని, కుల వృత్తికి సంబంధించి జీవో నెంబర్ 59ని సవరించి తమకు 20శాతం కులవృత్తి పనులను రిజర్వేషన్ ద్వారా కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించి అధికారికంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను జరుపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కురుమల శ్రీనివాస్, కోశాధికారి అంకాల రాజమౌళి, నాయకులు సిహెచ్. ప్రభాకర్, ఎ. సదానందం, కొల్లూరి శ్రీనివాస్, డి. ఓదెలు, సిహెచ్. తిరుపతి, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ప్రభాత వార్త తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యాక్రమాన్ని సర్పంచ్ వడ్లూరి శంకర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, నాలుగు రోజులపాటు కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రయాంక , ఎంపిటీసి కొంరయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సిబ్బంది, కార్యదర్శి అశోక్ పాల్గోన్నారు.

మెటుపల్లి వార్త

## కొలిమికుంటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఐకెపి సెంటర్‌ను, ఫ్యాక్స్ సెంటర్‌ను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, మాజీ సర్పంచ్ తోట ప్రభాకర్ రెడ్డి, చొక్కల్ల కనుకయ్య, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్యాల మహేందర్, ఐకెపి సిసి పర్శరాములు, నాయకులు చొక్కల్ల ఆశాలు, మల్యాల మోహన్, పెరుమాండ్ల వెంకట్రాజం, చీకట్ల తిరుపతి, ఆవుల వెంకటయ్య, చొక్కల్ల కనుకయ్య, ఆకుల తిరుపతి, తోట రాజన్న, సత్తు లక్ష్మణ్, మల్యాల సత్తయ్య, ప్రభాకర్, ఆవుల ఆశోక్, మల్యాల నారాయణ, చొక్కల్ల స్వామి, బందారపు కనుకయ్య, ఓదేలు, రేగుల తిరుపతి, లావణ్య, పావని, రేణుక, ఫ్యాక్స్ సిబ్బంది తాళ్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పలువురు చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో ఒక నిరుపేద మృతుని కుటుంబానికి పలువురు చేయుతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన దీకొండ లక్ష్మినారాయణ అనారోగ్యానికి గురై 45 రోజులు చికిత్స పొంది మృతి చెందాడు. వైద్యం ఖర్చుల కోసం ఉన్న కాస్తా భూమిని అమ్ముకోవడం తో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ వారి తాత కొడుగూటి వీరయ్య జ్ఞాపకర్థంవెయ్యి రూపాయాల ఆర్థిక సహాయాన్నిఅందజేశారు. బిఆర్‌ఎస్‌గ్రామ శాఖఅధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి 25 కిలోల రైస్ ఆవుల సదయ్య 25 కిలోల రైస్ అందజేశారు. ఇంకా ఎవరైనాదాతలు కుటుంబానికి చేయూతనివ్వాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ గజ్జెల శంకర్, వార్డు సభ్యులు, బిఆర్‌ఎస్ సినియర్ నాయకులు, గసికంటి సోనియా కుమార్,దీకొండ రమేష్, దీకొండ భూమయ్య, దీకొండ సుధాకర్, దీకొండ రమణాసాయి, దీకొండ ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## వైధ్యాధికారులకు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతంగా ముగించిన సందర్భంగా మండల గ్రామ వైద్యాధికారులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాహిని, ప్రాథమిక హెల్త్ సెంటర్ సిబ్బంది, ఉపసర్పంచ్, సెక్రటరి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకెపి లీడర్స్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**- ఉమ్మడి జిల్లాలో 37 పరీక్ష కేంద్రాలు**

**- ప్రిన్సిపాల్ పి. మంగతాయరు**

చొప్పదండి ప్రభాతవార్త:

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి లో ప్రవేశానికి గాను నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లను పూర్తి చేశామని ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లకు సంబందించిన వివరాలను విలేకరులకు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందేందుకు ఈనెల 29న ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు హాల్‌టికెట్లు అందుబాటులో ఉన్నాయని నవోదయ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. సాంకేతిక లోపాలు తలెత్తితే విద్యాలయంలో ముందుగా సంప్రదించాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.



7730 మంది అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరౌతున్నారని అన్నారు. హాల్ టికెటు ఉంటే పరీక్షకు అనుమతిస్తారని తెలిపారు. హాల్ టికెట్‌తోపాటు ఆదార్‌కార్డు లేదా నివాస దృవీకరణ పత్రము పరీక్ష కేంద్రానికి తీసుకుని రావాలని అన్నారు. ఉదయం 10.30 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని 11.00 గంటల తర్వాత ఒక నిమిషం అలస్యమైన అనుమతి ఇవ్వరని అన్నారు. ఉదయం 11.30 గంటల నుండి మద్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని అన్నారు. విద్యార్థులు బ్లూకలర్, బ్లాక్ కలర్ పెన్నులు మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

## మొక్కజొన్నకు మద్దతు ధర

**- చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



ఆహర్నిషలు శ్రమించే అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని మొక్కజొన్న రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని జువ్వాడి చొక్కరావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఇందులో భాగంగా చొప్పదండి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నను కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతుకు 1962 రూపాయల మద్దతు ధర ఉందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు వ్యవసాయ మార్కెటింగ్ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, చొప్పదండిశాసన సభ్యులు సుంకె రవిశంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత మేలుకో గంజాయి మానుకో

**-మల్లాపూర్ ఎస్సై వినూత్న ప్రచారం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో యువతకు గంజాయి మానుకో యువత మేలుకో అనే నినాదంతో వార్త కథనానికి స్పందిస్తూ మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ అన్ని గ్రామాలలో ఆటో ద్వారా ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. అలాగే గ్రామంలోని వీధులలో ప్లెక్సీలు ఏర్పాటు చేసి యువకులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయికి దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్ కోసం కృషి చేయాలని తెలిపారు. చెడు అలవాట్లకు అలవరచుకోకుండా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. అలాగే జగిత్యాల డిఎస్పి లక్ష్మినారాయణ, పలువురి ఫోటోలతో ప్లెక్సీ ఏర్పాటు చేశారు. వేసవి కాలం దృష్ట్యా యువకులు, విద్యార్థులు, పిల్లలు జలశాయాల వద్దకు ఈతకు వెళ్ళే అవకాశమున్నందున తల్లిదండ్రులు వారిపై నిఘా పెట్టాలని ఈత సరాదాలో నీటిలో ప్రమాదాలు జరిగి ప్రాణపాయం జరిగే అవకాశముందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చెరువలు, కాలువల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల సహకారంతో జలశాయాల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసి రాబోయే కాలంలో ఎటువంటిప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోబడునని ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై ఫిర్యాదు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కర్ణాటక ఇంచార్జి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుపై కొందరు ప్రింట్ మీడియాలో తప్పుడు వార్త ప్రచారం చేస్తున్నారాని అట్టి వార్తను కోరుట్ల నియోజకరవర్గ సోషల్ మీడియా ఇంచార్జిలు ఎండి నసీర్, ఎడ్లనవీన్‌లు అను వ్యక్తులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరువు ప్రతిష్టలు అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నా తరుణంలో వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఖుతుబోద్దిన్ మాట్లాడుతూ శ్రీధర్ బాబు పరువుకు భంగం కల్గిస్తూ అసత్య ప్రచారలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలపుతూ శ్రీధర్‌బాబును కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా పరువుతీయడానికి ప్రయత్నిస్తున్న ఎండి నసీర్, ఎడ్లనవీన్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరె రాజ్‌కుమార్, ముద్దం ప్రశాంత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గృహనిర్భందాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

రైతులకు మద్దతుగా పాశిగామ గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్భంధం చేసిన ఘటనను నిరసిస్తూ ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ మెట్‌పల్లి సీనియర్ కాంగ్రెస్ శ్రేణులు కొమొరెడ్డి కరం చంద్ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాశిగామ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ వలన ప్రజలకు హానీ జరుగుతుందని ఇట్టి విషయమై రైతులకు, ప్రజలకు మద్దతుగా వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని నిర్భందించడం అప్రజాస్వామికమని రైతులు, ప్రజలు అన్ని గమనిస్తున్నారాని నియంత పాలనను చరమ గీతం పాడే సమయం దగ్గరలోనే ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు, రైతులు సంక్షేమంగా ఉన్నారాని వారు కాంగ్రెస్ ప్రభుత్వన్నే అధికారంలోకి రావాలని కోరకుంటున్నారాని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణి

రామడుగు ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వారోత్సవాలు భాగంగా మండలంలోని వెలిచాల గ్రామంలో బిజేపి ఎస్సీ మోర్చా మండల శాఖ అద్యక్షులు చంటి జితేందర్ ఆద్వర్యంలో స్పందన యువసేనా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వృద్దుల ఆశ్రమంలో గురువారం పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డి హజరై వృద్దాశ్రమంలోని వృద్దులకు పండ్ల పంపిణి చేశారు. అనంతరం జాడి బాలారెడ్డి మాట్లాడుతూ ఆశ్రమం నిర్వహిస్తున్న నిర్వహకులకు అభినందనలు తెలియజేశారు. రాజ్యాంగానికి అనుకూలంగా నరేంద్రమోడి ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాత్రం అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సభ్యులు గుడిపాక రాములు, ఒబిసి కార్యవర్గ సభ్యులు నాగుల వెంకటేష్ గౌడ్, బిజేపి నాయకులు రమేష్, మీసాల సునిల్ పాల్గొన్నారు.

# ఇంటింటికి చల్మెడ వైద్య సేవలు

**-నిజామాబాద్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**-చల్మెడ ఆనందరావు వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ లక్ష్మినర్సింహారావు**

కోనరావు పేట,ప్రభాతవార్త

ప్రతి ఇంటింటికి చల్మెడ వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహారావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చల్మెడ ఆనందరావు వైద్య,విజ్ఞాన సంస్థల ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అంతకుముందుకు గడపడకు వైద్య బృందం వెళ్లి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌తో వ్యాధులను గుర్తించి, ముందే వారికి కావాల్సిన వైద్య సేవలను అందించేందుకు వీలుంటుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నా వారికి ఉచితంగా మందులను అందజేయడం జరుగు తుందన్నారు. అసరమైనా వారికి ఉచితంగానే ఆపరేషన్‌లో తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తా మన్నారు. ఆరోగ్యవంతమైనా సమాజం కోసం చల్మెడ ఆనందరావు సంస్థలు ఎప్పుడూ కృషి చేస్తాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి వచ్చే తమ వైద్య బృందానికి సహకరించి, ఆరోగ్య సమస్యలను వివరిస్తే, వాటికి తగ్గ వైద్య సలహాలు, సూచనలతో పాటు మందులను అందజేయడం జరుగుతుం దన్నారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న





వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, స్థానికులు, వైద్య బృందం పాల్గొన్నారు.

# చెరువులో మునిగి ఆవు,కోడె మృతి

**-రైతుకు రూ.లక్ష వరకు నష్టం**

**-కన్నీమున్నీరుగా విలపించిన రైతు కుటుంబం**

**-బాధిత రైతును అదుకోవాలన్నా స్థానికులు**

కోనరావు పేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం సుద్దాల ఊం చెరువులో ప్రమాదవశాత్తు మునిగి ఆవు,కోడె మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన సుకంరి పర్శరాములుకు చెందిన ఆవు,కోడెలను ఎండ్ల



బండికి కట్టి, మిగితలతో ఊర చెరువులో దహార్తి తీర్చేందుకు తీసుకెళ్లారు. నీళ్ల తాగుతున్న సమయంలో పక్కన మరో ఎద్దులు బెదరడంతో భయపడ్డ ఆవు,కోడె పక్కన ఉన్న లోతు ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో బండితో సహా రెండు నీటిలో మునిగాయి. గమనించిన రైతు కేకలు వేయడం అప్పటికే నీటిలో మునిగి ఉన్న ఆవు,కోడె బయటకు తీసే వరకు మృత్యువాత పడ్డాయి. వాటిని చూసి రైతు పర్శరాములు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించారు. పర్శరాములు ప్రతినిత్యం ఆవుకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాతే వ్యవసాయ పనులు వెళ్లేవేడని, మరో నెల వ్యవధిలో మరో ప్రాణికి పోసేందన్నారు. వారి రోధిస్తున్న తీరును చూసి పలువురు కంటతడి పెట్టారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని, బాధిత రైతును ప్రభుత్వం అదుకోవాలని స్థానికులు కోరారు. ఈ ప్రమాదం తెలుసుకున్న స్థానికులు అధిక సంఖ్యలో చెరువు వద్దకు చేరుకున్నారు.

# ప్లీనరీలకున్న సమయం పరామర్శకు లేదా...?

వీర్నపల్లి, ప్రభాతవార్త:



భారాస నాయకులకు ప్లీనరీలపై ఉన్న సమయం రైతులను పరామర్శించేందుకు లేదని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంతోపాటు మద్దిమల్ల, కంచర్ల, బంజేరు, రంగంపేట, వన్‌పల్లి, శాంతినగర్‌లో గురువారం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పొలాలను పరిశీలించారు. రైతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. సరైన సమ యంలో కొనుగోలు కేంద్రాలను తెరిస్తే నష్టం కొంత తక్కువగా ఉండేదని అభిప్రాయపడ్డారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 వేలు బేషరతుగా అందజేయాలని డిమాండ్ చేశారు. వీర్నపల్లికి చెందిన రాజు, వన్‌పల్లికి చెందిన గంగారాం ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 2 వేల నగదుతోపాటు 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మల్లేశం, ప్రధానకార్యదర్శి తిరుపతినాయక్, నాయకులు బండారి మహేష్, వేణు, లక్‌పతి, పీర్యా, శేఖర్, గోవర్ధన్, దేవరాజు, రామకృష్ణ, అనుప్ తదితరులు పాల్గొన్నారు.

# నేరల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీస్ మరో అడుగు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




జిల్లాలో పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకం, గౌరవం మరింత పెరిగేల జిల్లాలలో ఇంటర్‌సెప్టర్ వాహనం ద్వారా సేవలు అందించవచ్చని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇంటర్ సెప్టర్ వాహానాన్ని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమెదటగా ఇంటర్‌సెప్టన్ వాహానం ద్వారా నేరాల నియంత్రణకు ఉపయోగపడుతుందని అన్నారు. సిరిసిల్ల టౌన్, వేములవాడ టౌన్‌లో నిత్యం తిరుగుతూ ర్యాలీలు, ధర్నాలు, అల్లర్లు జరిగినప్పుడు 360 డిగ్రీల కేమారలతో రికార్డు చేసి ఉన్నత అధికారులకు తెలియాజేస్తారు. ఇద్దరు డ్రిస్టక్ గార్డ్ సిబ్బందితో వాహానం సిరిసిల్ల, వేములవాడ ప్రదాన కూడల్లో నిత్యం తిరుగుతూ శాంతి భద్రత పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పి వెంట ఆర్ఐ రజికాంత్, టౌన్ సిఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

బసంతనగర్ సమీపంలోని కురుమపల్లెలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరన్నపట్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం పోచమ్మ బోనాలను యాదవ సంఘం సభ్యులు నిర్వహించారు. గ్రామానికి చెందిన యాదవ కుటుంబాల మహిళలు బోనాలను నెత్తిన బెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గొర్రె రాజలింగు, కాల్వ రాజలింగు, పొలవేని గంగయ్య, మూసరి స్వామి, అరిగెల రాజయ్య, వేంసాని సూర్య ప్రకాష్, బూస కొమురయ్య, గొర్రె ఓదెలు, గొర్రె బాపు, మూసరి సమ్మయ్య, పొలవేని సమ్మయ్యతోపాటు యాదవ సంఘం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# సామూహిక శ్రీమంతలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల అర్బన్ సుభాష్ నగర్ సెక్టార్‌లో 25వ అంగన్వాడి కేంద్రాలు సెంటర్ పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లల వార్షికోత్స వం గురువారం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ హాజరయ్యరు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవతంగా పుట్టడం జరుగుతుందని అన్నారు. బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గర్భవతులు పోషకాహారంతో కూడిన పదార్థలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు తల్లి ముర్రు పాలు పట్టించాలని అన్నారు. పిల్లలకు మంచి పొషకాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో అలేఖ్య, సూపర్‌వైజర్ దివ్వ, అంగన్వడి టీచర్ కల్లూరి చందన, మమత, మంజుల, సునీత, నాగలక్ష్మి, సురేఖ, జ్యోతి, బాగ్య, అన్నపూర్ణ, మహేశ్వరి, వనజ, జ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేలు చెల్లించాలి

**- బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :



అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన జిల్లాలోని పలు గ్రామాలలో అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షానికి రైతులకు అపార నష్టం జరిగిందన్నారు. పంటలు నష్టపోయిన రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోల్లు కేంద్రాలు ముందుగానే ప్రారంబించి ఉంటే కొంతమేరకు నష్టం తగ్గేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో పెట్టుకుని నష్ట పరిహారం చెల్లించాలని లేని పక్షంలో రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బామ్లానాయక్ తండా, కన్నాల, జిడినగర్ గ్రామాల్లో గురువారం కన్నాల సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. ఫ్యాక్స్ చైర్మన్ బయ్యాపు మనోహర్ రెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గత వారం రోజుల నుంచి కన్నాల సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అనేక గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను బయ్యాపు మనోహర్ రెడ్డి ప్రారంభించారు. గురువారం ప్రారంభించిన కేంద్రాల్లో సర్పంచ్ రాజు నాయక్, మల్కా చంద్రకళతోపాటు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అండదండలతో రైస్ మిల్లర్ల ఆగడాలు

- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ - కలెక్టర్‌కు బిజెపి నేతల వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అండదండలతో రైస్ మిల్లర్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు సత్యనారాయణ అన్నారు. సిఎం కెసిఆర్ తీరుతో రైతులు అరిగోస పడుతున్నారని, అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్య నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, జిల్లా ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్ మాట్లాడారు. సిఎం కెసిఆర్ రైతులకు ఇస్తానన్న పది వేల రూపా యలు వెంటనే రైతు ఖాతాలలో జమా చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి రైతులను ఆదుకోవాలని, తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా, తాలు, టప్ప పేరుతో ఎలాంటి కట్టింగ్ లేకుండా తీసుకోవాలని డిమాండ్ ఛేశారు. లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, చందుపట్ల సునీల్ రెడ్డి, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, దాడి సంతోష్, పిడుగు క్రిష్ణ, నాంపల్లి రమేష్, తంగేడు రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, బెజ్జంకి దిలీప్ కుమార్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, కందుల సదానందం తదితరులున్నారు.

# విధుల్లోంచి డిఈవోను తొలగించి విచారణ చేపట్టాలి

- ఎస్‌టియుటిఎస్‌చే అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**జగిత్యాల,ప్రభాతవార్త:** విధుల పట్ల, నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, నిబంధనలకు విరుద్ధంగా పలు ఉత్తర్వుల జారీ వంటి పనులతో ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జగిత్యాల డిఈవో జగన్మోహన్ రెడ్డిని వెంటనే విధుల నుంచి తప్పించి సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు బైరం హరి కిరణ్ ఇతర బాధ్యులు అదనపు కలెక్టర్ బిఎస్ లతకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. గురువారం జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, కార్యదర్శి మచ్చ శంకర్‌లు తమ పిర్యాదును కలెక్టర్‌కు ఇచ్చేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టరుకు తమ వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా చెప్పా పెట్టకుండా వెళ్లిన టీచర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తిరిగి విధుల్లోకి చేరేందుకు పరోక్షంగా సహకరిస్తున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరిస్తూ విద్యా వ్యవస్థకే మచ్చ తెస్తున్నాడని వెంటనే విధుల్లోంచి తప్పించి సమగ్ర విచారణ చేపట్టాలని నిజానిజాలు వెలుగు చూస్తాయని బైరం హరికిరణ్, మచ్చ శంకర్‌లు కోరారు.

# ఏండ్లు గడుస్తున్నా ఎన్నికల హామీల జాడేది..?

- పత్తాలేని రుణమాఫీ, నిరుద్యోగ భృతి - ప్రభుత్వంపై ఒత్తిడికే ధరఖాస్తుల సేకరణ
- కాంగ్రెస్ సీనియర్ నేత గజ్జల స్వామి




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఏండ్లు గడుస్తున్నా నేటికి అమలుకు నోచుకోలేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు, యువతకు మేలు చేయాలనే లక్ష్యంతో ప్రజాహిత ధరఖాస్తుల సేకరణ ఉద్యమం చేపడుతున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల స్వామి చెప్పారు. గురువారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్జల స్వామి మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫేస్టో అంటే ప్రజలు భగవద్గీతలా భావిస్తారని, ఇలాంటి మ్యానిఫేస్టోలో గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల హామీలు ఏండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదన్నారు. ఎన్నికలు రాబోతున్నాయని ప్రభుత్వం హామీలు అమలు చేసేలా కనిపించడం లేదని స్వామి అన్నారు. అందుకే ఎన్నికల ప్రధాన హామీలైన రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, విద్యావంతులైన యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిగా ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించారన్నారు. రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతిపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి రైతాంగాన్ని, నిరుద్యోగ యువతను జాగృతపరచడానికి ప్రజాహిత కార్యక్రమాన్ని చేపడుతున్నామని గజ్జలస్వామి అన్నారు. ఒక ప్రాజెక్టును చేపడితే దాని ద్వారా వచ్చే లాభాన్ని ప్రజలకు వివరించాలని, అవగాహన కల్పించాలని ప్రభుత్వం అలా కాకుండా నిర్భందాలను కొనసాగిస్తోందన్నారు. అందులో భాగమే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల గృహ నిర్బంధమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే ప్రశ్నించే వారిని పట్టుకెళ్లి జైల్లో పెట్టే సంస్కృతి నేడు రాష్ట్రంలో కనిపిస్తోందని మందకృష్ణ మాదిగ, తీన్మార్ మల్లన్న సంఘటనలు ఉదాహరణలన్నారు. ప్రజాహిత ధరఖాస్తుల సేకరణ ఉద్యమంతో రైతులకు, యువతకు మేలు జరుగుతుందని ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టే ఈ ధరఖాస్తుల సేకరణలో రైతులు, యువత పెద్దఎత్తున పాల్గొని తమ ధరఖాస్తులను సమర్పించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టీయుసి ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుమ్మడి కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మిపతిగౌడ్, కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, ముదిరాజ్ మహాసభ యువజన అధ్యక్షులు కొమురయ్యలు ఉన్నారు.

# సుందరగిరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని సింగిల్ విండో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ గురువారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్య కొనుగోల్లు వేగవంతం చేయాలని, కేంద్రం నుండి పంపించాల్సిన బాధ్యత మీరు తీసుకోవాలని, పంపిన ధాన్యాన్ని మిల్లుల్లో దింపే విధంగా మేము చూసుకుంటామన్నారు. ఒకవేళ తడిసిన ధాన్యం ఉన్నట్లైతే దానిని ఎండనిచ్చి తర్వాత కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షానికి రైతులు ఆందోళన చెందవద్దని, కేంద్రాల్లో ఉన్న ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని, కొనుగోల్లలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహించవద్దని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువ లోడుల్లో ధాన్యం తరలించటానికి స్థానికంగా ట్రాక్టర్ల కొరత ఉందని చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి జేసీ దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర పరిధిలోని సమస్యలు మీరే చూసుకోవాలన్నారు. కొనుగోల్లపై అదనపు కలెక్టర్ హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసీ మెడబోయిన తిరుపతి, సింగిల్ విండో కాటం నర్సయ్య, రెవెన్యు ఆర్ఐ శైలజ, సింగిల్ విండో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిగురుమామిడిలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని కూడా జేసీ సందర్శించారు. ఇందులో ఏపీఎం మట్టెల సంపత్‌కుమార్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు వేగవంతంగా
# జరిగేలా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్‌ను కలిసిన ఫ్యాక్స్ చైర్మన్లు



**తంగళపల్లి, ప్రభాతవార్త:** జిల్లా సింగిల్విండో చైర్మన్లు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను కలిసి వరిధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లువారు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో లారీల సమస్య లేకుండా చూడడం కొరకు అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం తడిసిపోతున్నందు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లులో దిగుమతి చేసుకోవాల్సిందిగా వినతిపత్రంలో అదనపు కలెక్టర్‌ను కోరారు. ఈ విషంపై అదనపు కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా పౌరసరఫరాల అధికారులు డిఎం, డిఎస్‌వోలు, అలాగే రైస్‌మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజుతో చర్చించి జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వారికి సూచించారు.

# రైతుల పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ

- నగర మేయర్ వై.సునీల్‌రావు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** రైతులపై, రైతు సమస్యలపై మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్, బీజేపీ నాయకులకు రైతు సంతోషం పట్ల చిత్తశుద్ధిలేతని నగర మేయర్ వై.సునీల్‌రావు వాపోయారు. స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు భీమా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, పంట రుణాల మాఫీ వంటి పథకాల ద్వారా తెలంగాణ రైతాంగం సంతోషంగా ఉన్నారని, ఇలాంటి పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రల్లో ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరేకు 16 వందల 40 కోట్లు రైతులకు పంట రుణాల రూపంలో మాఫీ జరిగిందని, రైతు బంధు పథకం ద్వారా రూ.15,350కోట్లు 3 లక్షల 40 వేలు ఎకరాలకుగా లక్ష 72వేల మంది రైతులకు లబ్ధి జరిగిందని, కాలువ చివరి ఆయకట్టు పంట పొలాలకు కూడా సాగు నీరందిస్తున్న ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతున్నదని తెలిపారు. రైతుల నుండి పండిన పంటను కొనాలంటే కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెట్టి తప్పించుకుంటుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాలు ద్వారా తీసుకుంటుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా పంట నష్టపోయిన రైతు ప్రతి ఎకరానికి రూ.10వేలు సహాయం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అన్ని జిల్లాల్లో ఎన్ని వేల ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారో అంచనా వేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు అందాయని, అధికారుల అంచనా మేరకు ప్రతి ఎకరానికి రూ.10వేలు రైతులకు అందుతాయని భరోసా ఇచ్చారు. ఎంపీ సంజయ్‌కుమార్‌కు నిజంగా రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఎకరానికి 10వేలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఇది తన కర్తవ్యం అని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు నూకలు చెల్లాయని, కార్మికులు, కర్శకులు, నిరుద్యోగులు అందరూ ప్రభుత్వ పక్షాన నిలబడి వారికి తగిన గుణపాఠం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు గుగ్గిల్లపు జయశ్రీ, గంది మాధవి, కంసాల శ్రీనివాస్, ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్, నక్క కృష్ణ పాల్గొన్నారు.

# మహానీయుల ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహానీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం భగీరథ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌లు లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి భగీరథ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహానీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. భగీరథుడు మహాజ్ఞాని, పరోపకారానికి పెట్టిన పేరును, దీక్షకు, తత్వానికి ప్రతి రూపం అని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చిన లెక్క చేయకుండా అనుకున్నది సాధించే వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర పరిశ్రమల చేసి అసాధ్యమైన దాన్ని సాధించే వారిని భగీరథ ప్రయత్నం అని అంటారని తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, బిసి సంఘాలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులున్నారు.



# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హౌస్ అరెస్టు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం పాసిగాంలో ఇథనాల్ ప్రాజెక్టు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండగా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తున్న దృష్ట్యా ఆ గ్రామస్తులను కలిసేందుకు వెళ్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని జగిత్యాల పట్టణ సిఐ రామచందర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.జగిత్యాల ఇంట్లో నుండి గురువారం పాసిగామకు వెళ్తుండగా జీవన్‌రెడ్డిని జగిత్యాల పోలీసులు బయటకు వెళ్లకుండా హౌస్ అరెస్టు చేశారు.అలాగే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ధర్మపురిలో సిఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.పాసిగాం గ్రామంలో ఇథనాల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయవద్దంటూ పాసిగాం గ్రామంతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామస్తులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు.ఆందోళన చేస్తున్న గ్రామస్తులను కలిసేందుకు వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను పోలీసులు గృహనిర్భంధం చేశారు.ఎమ్మెల్సీ తో పాటు జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు మన్సూర్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు నేహాల్ తదితరులను పోలీసులు జీవన్‌రెడ్డి నివాసంలో గృహ నిర్భందం చేశారు.రైతులకు మద్దతుగా పాశిగామ గ్రామనికి వెళ్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గృహనిర్భందించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల కాంగ్రెస్ నాయకులతో కలిసి జీవన్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు.జీవన్‌రెడ్డికి సంఘీభావం తెలిపిన వారిలో అల్లూరి మహేంధర్‌రెడ్డి, పెరుమండ్ల సత్యనారాయణ, భజన్న, శ్రీకాంత్‌రెడ్డి, సురేంధర్‌రెడ్డి ,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలను అరిగోస పెడుతున్న మోడీ సర్కారు

- బిజెపిని గద్దె దింపండి... దేశాన్ని రక్షించండి - ప్రజా చైతన్య యాత్రలో చాడ వెంకట్ రెడ్డి




**ముత్తారం, ప్రభాతవార్త:** కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు దేశ ప్రజలను అరిగోస పెడుతుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. బిజెపి కో హటావో... దేశ్ కో బచావో నినాదంతో సిపిఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర గురువారం ముత్తారం మండలానికి చేరింది. ఈ సందర్భంగా ప్రజలు యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చాడా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... మోడీ సర్కారు గద్దెనెక్కాక ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. నిత్యవసర ధరలను ఆకాశాన్నంటించి సామాన్యులు బతికే పరిస్థితులు లేకుండా చేసిందని, గ్యాస్ ధరలు ఒకప్పటితో పోల్చిచే ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నాయని అన్నారు. ఇక పర్మినెంట్ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసేందుకు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు చూపి బడా పారిశ్రామిక వేత్తకు దారాదత్తం చేస్తుందని, ఇది ఇలానే కొనసాగితే పూర్తి దేశాన్నే అమ్ముతారని అన్నారు. ఇక రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకు వచ్చి రైతాంగానికి నష్టం చేసే ప్రయత్నం చేయగా, రైతాంగం వీరోచితంగా పోరాడి దాన్ని అడ్డుకుందని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు కూడా అలానే ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో దేశాన్ని రక్షించుకోవాలని, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, అప్పుడే అది సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి గౌతం గోవర్ధన్, జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, గుంటి వేణు, తాండ్ర సదానందం, వెన్న సురేష్ తదితరులున్నారు.

# రైతులను పట్టించకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- కరువు మండలాలుగా ప్రకటించాలి
- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదని అకాల వడగండ్ల వర్షంతో అన్నదాత కన్నీటి పర్యంతం అయితే తక్షణ చర్యలు చెపట్టకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరకు యాభైవేల నష్ట పరిహారాన్నిఅందించాలని అన్నారు. రెండు సార్లు కురిసిన వడగండ్ల బిభత్సానికి అన్నదాత పూర్తిగా నష్టపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కరువు మండలాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మామిడి, వరి, మొక్కజొన్న, ఇతర కూరగాయల పంటలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. వడగండ్ల వానకు మిగిలిన వరిధాన్యాన్ని కోత కోస్తే కనీసం కూలీ కూడా రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం లేదని అన్నారు. చాలామంది రైతులు పంట పొలాలను చూసి ఆందోళన చెందుతున్నారని అన్నారు. తక్షణమే రైతు ఖాతాలో ఎకరానికి యాభైవేల వంతున జమ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి బీబత్సాన్ని అంచనలు వేసుకుని రైతులకు నష్ట పరిహారం అందించాలనిఅన్నారు. తక్షణమే సహాయం అందకుంటే కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



# అంగన్‌వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రైవేటు స్కూళ్లకు దీటుగా విద్యబోధన
- గంగాధర ప్రాజేక్టు సిడిపిఒ కస్తూరి

**చొప్పదండి ప్రభాతవార్త:** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడి సేవలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఐసిడిఎస్ ప్రాజేక్టు సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణం, వెదురుగట్ట గ్రామంలో ప్రీస్కూల్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రాలలో ప్రైవేటు స్కూళ్లకుదీటుగా ప్రాథమిక స్థాయి విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థి మానసిక సామర్థ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆట పాటలతో కూడిన విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు మానసిక పరిపక్వత పొందితేనే వారి ఆరోగ్యంలో ఎదుగుదల ఉంటుందని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యబోధన చేసేందుకు అంగన్‌వాడి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.పిల్లల ఎదుగుదలకు, గర్బిణి స్త్రీల ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను అర్హులైన వారు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్దను చూపాలనిఅన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఐసిపిఎస్ కౌన్సిలర్ భూమేష్, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, ఆయాలు, పలువురు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు

# నష్టపరిహారం అందించాలి

- జిల్లా కలెక్టర్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం



**మంథని - ప్రభాతవార్త:** ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనేనష్టపరిహారం చెల్లించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు బిజెపి నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.50వేలు చెల్లించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఇస్తానన్న రూ.10వేలువెంటనే చెల్లించాలని అదేవిధంగా కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్‌భీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని వారు కోరారు. కల్లాల్లో తడిసిన వరిధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రైస్‌మిల్లర్ల దోపిడిని అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అద్యక్షుడు రావుల రాజేందర్, జిల్లా ఇంఛార్జీ రాంనాథ్, బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డి, సోమారపు సత్యనారాయణ, మల్లికార్జున్‌తో పాటు మంథని అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, బోయిని నారాయణ, బూడిద తిరుపతి, కోరబోయిన మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిపైన మాట్లాడకుండా

# అవాక్కులు చవాక్కులు మాట్లాడుతారా

- బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవిందర్



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపైన మాట్లాడకుండా ఇష్టం వచ్చినట్లు తమ నాయకుని గురించి అవాక్కులు చవాక్కులు కాంగ్రెస్ నాయకులు మాట్లాడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని దమ్ముంటే అభివృద్ధిపైన చర్చకు రావాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొండ రవిందర్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తమ నాయకుడు పుట్ట మదు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే జవాబుచెప్పలేక కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా పుట్ట మదు మంథని నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలోకి తీసుకుపోతున్నాడనిన ఆయన అన్నారు. 40ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించాలన్నారు. వారసత్వరాజకీయాల గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు వారసత్వ రాజకీయం గురించి తెలుసుకోవాలన్నారు. మంథని పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న సూరయ్యపల్లి గ్రామానికి వెళ్లటానికి వాగుపైన వంతెన నిర్మాణం చేపట్టింది ఎవరని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలకులు 40 సంవత్సరాల నుండి ప్రజల సమస్యల గురించి ఎందుకు పట్టించుకోలేదన్నారు. మంథని నియోజకవర్గంలో అవినీతి లేకుండా నిర్మించిన ఒక్క ఇందిరమ్మ ఇండ్లు ఉందో చూపెట్టాలన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తమ నాయకుని గురించి తప్పుగా మాట్లాడితే తాము కూడ తప్పుగా మాట్లాడుతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణ, యూత్ అద్యక్షుడు రమేశ్, మంథని లక్ష్మన్, ఆసీఫ్, ఆరిప్, ఖలీల్ పాల్గొన్నారు.

# మే 01 నుంచి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణ

- జిల్లా యువజన క్రీడాధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 01 నుంచి జిల్లా యువజన, క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పది గ్రామాల్లో క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడా అధికారి వై.తిరుతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి 16 అభ్యర్థనలు రాగా, అందులో నుంచి పట్టణ ప్రాంతాలను మినహాయించి పది గ్రామీణ ప్రాంతాల శిక్షణ శిబిరాలను మాత్రమే ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎంపిక చేయబడ్డ సంబంధిత గ్రామాలకు చెందిన 16 సంవత్సరాల లోపు బాల బాలికలు సంబంధిత శిక్షకుల వద్ద తమ తమ పేర్లను ఈ నెల 30వ తేదీలోపు నమోదు చేయించుకొని, ప్రతి రోజు ఉదయం 6గంటల నుంచి 8.30గంటల వరకు సంబంధి క్రీడా మైదానాల్లో తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ వేసవి సెలవులను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.

# ధాన్యం సమస్యను పరిష్కరించండి

**చందుర్తి, ప్రభాతవార్త :**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకునే విధంగా కృష చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌తో కలిసి అన్ని మండలాల చైర్మన్లు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. రైస్‌మిల్లర్లు ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత లేకుండా చూడాలని, అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైస్‌మిల్లులో దిగుమతి చేసుకునే విధంగా చూడాలన్నారు. రైస్‌మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారితో చర్చించి జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్లు ఏనుగు తిరుపతిరెడ్డి, కృష్ణదేవ



రావు, రామ్మోహన్‌రావు, బండి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇంటికొక బోనాన్ని డప్పుచప్పుళ్లతో పోచమ్మకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామ సర్పంచి లింగంపల్లి సత్తయ్య, స్థానిక సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ క్రికెట్ విజేతగా వేములవాడ టీం

**వేములవాడ, ప్రభాతవార్త :**



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన కేలో కరీంనగర్ జీతో కరీంనగర్ క్రికెట్ టోర్నమెంట్‌లో వేములవాడ అసెంబ్లీ టీం విజేతగా నిలిచింది. వేములవాడ అసెంబ్లీకి మొదటి విజేతగా నిలిచిన టీంను గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ సత్కరించి రూ. 5వేలు అందించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో జరిగిన క్రికెట్ పోటీలలో వేములవాడ విజేతగా నిలవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బిజెపి నాయకులు క్రికెట్ టీం సభ్యులు ఉన్నారు.

## లాలపల్లెలో పరదాలు వితరణ

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన గాలి భారీ వర్షాల వల్ల ఊట్ల నరసయ్య, బాసంపల్లి రమేష్ లకు చెందిన ఇంటి మీద పరదాలు పూర్తిగా చినిగిపోయి వర్షానికి నీళ్లు ఇంట్లోకి రావడంతో తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ వెంటనే స్పందించి రెండు పరదలను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. అడిగిన వెంటనే ఆదుకొని సహాయం చేసిన బొద్దుల లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, మండల అధ్యక్షుడు బింగి రాజు, ప్రధాన కార్యదర్శి రాయనవేని శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్రీనివాస్, చిప్ప శ్రీకాంత్, జెట్టి సతీష్, పిట్లల నరేష్, చిప్ప వెంటేశం, దేవయ్య, రాజు, మహేందర్‌లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో

**- చిన్నారులకు అన్నప్రాసన**



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని బెలూన్స్‌తో ముస్తాబు చేశారు. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మంజుల ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్ని సౌకరానయలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కండె ఎల్లయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ప్రభుదేవాను పరామర్శించారు.

## తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



అకాల వర్షంతో తడిచిన వరిధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్, ముంజంపల్లి, దేవంపల్లి గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలలో తాలు పట్టుటకు యంత్రాలు, తాత్పత్రిలు వంటి పలు ఏర్పాట్లను వెంటనే ఏర్పాటు చేయాలని డిసిఓను కోరారు. కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా ప్రారంభించడం వల్లే ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు రాళ్లపల్లి సంపత్, రామిడి తిరుపతి, కొత్తకొండ శంకర్, మండల కోఆర్డినేటర్ గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, రామిడి తిరుమల్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల సమీపంలో జరిగిన ప్లీనరీకి వెళ్లి ప్రమాదవశాత్తూ గాయపడిని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రవీణ్‌ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పరామర్శించారు. ప్రవీణ్ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రవీణ్‌ను పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, శేరయ్య, బాలయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, నందు తదితరులు ఉన్నారు.

## భారీగా తగ్గిన మంత్లీ సీజన్ టికెట్ ధరలు

**వేములవాడ, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణీకుల సౌకర్యార్థం మంత్లీ సీజన్ పాస్ ధరలను స్లాబ్ సిస్టం నుండి తీసివేసి కిలోమీటర్ల ప్రకారం లెక్కించి మంత్లీ సీజన్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని వేములవాడ డిపో మేనేజర్ తెలిపారు. సీజన్ పాస్ ధరలను స్లాబ్ సిస్టంట్ నుండి తీసివేసి కిలోమీటర్ల ప్రకారం లెక్కించి మంత్లీ సీజన్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా వేములవాడ కరీంనగర్ మధ్య ఎక్స్‌ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్టు ధర ప్రస్తుతం 2450 రూపాయలు ఉండగా 2050 రూపాయలకు తగ్గించారని, 20 రోజుల చార్జీలు వసూలు చేసి 30 రోజుల ప్రయాణానికి అనుమతిసానతరని తెలిపారు. ఇట్టి పాసు అన్ని హాలీడే రోజులలో కూడా పనిచేస్తుందని ప్రయాణీకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి సమస్యలపై విన్నవించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సిఅండ్ఎండి నడిమెట్ల శ్రీధర్‌కు పలు సమస్యలపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం విన్నవించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం నియోజక వర్గంలో ముఖ్యంగా గోదావరిఖనిలోని ముస్లిం సోదరులు పవిత్రమైన ఈద్గాలో ఎదుర్కొంటున్న సమస్యలపై తెలిపారు. అదేవిధంగా రామగుండం రీజియన్‌లో నివసించే కార్మిక కుటుంబాలు రక్షిత మంచినీటి సరఫరా చేయాలని విన్నవించారు. సమస్యలపై సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ సానుకూలంగా స్పందించారని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. త్వరలోనే వాటిని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పక్షాన తాను సాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. రామగుండం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలం అయ్యారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి ప్రజల సమస్యలు తనకు తెలుసునని, వాటి పరిష్కారం కోసమే నిరంతరం పని చేస్తున్నానని అన్నారు. ఈ సారి తనను ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

### - సింగల్ విండో చైర్మన్ మామిడాల ప్రభాకర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సింగల్ విండో చైర్మన్ మామిడాల ప్రభాకర్ అన్నారు. అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తగిన మద్ధతు ధర కల్పిస్తుందని, రైతులు కూడా దళారులను నమ్మిమోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్ధతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ ఓరుగంటి కళావతి, స్థానిక కార్పొరేటర్ బాదె అంజలీ దేవి, యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం, సమన్వయ కమిటీ సభ్యులు దాసరి బాలరాజ్, వ్యవసాయాధికారి ప్రభాకర్, సొసైటీ సీవో రమేష్, రమణ, అల్లూరు గ్రామ రైతులు కొయ్యడ రాజమౌళి, రాంరెడ్డి, గుర్రం రాజయ్య,



కంక మల్లేష్, బాదె శంకర్, దుర్గం పోశం, ప్రేమ్, రమేష , రఘు, అల్లూరు హమాలీ సంఘం వారు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో అట్టహాసంగా కల్చరల్ కార్నివాల్ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో బుధవారం రాత్రి కల్చరల్ కార్నివాల్ 2023 వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర కార్యదర్శి సిరిపురం సత్యనారాయణ, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవిలు పాల్గొని, జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రంగు రంగుల దుస్తులు ధరించిన చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్మా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ పాఠశాల అనేది సత్ప్రవర్తన కలిగిన భావి భారత పౌరులను సమాజానికి అందించే ఒక వ్యవస్థని అన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించాలనే ఒక సదుద్దేశ్యంతో 20 సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం పాఠశాల పదవ తరగతి తొలి బ్యాచ్ విద్యార్థిని అన్నం ప్రదీప్తి సిఏ కోర్సును పూర్తి చేసుకొని ఒక మంచి కంపెనీలో జాబ్ చేస్తూ పలువురు విద్యార్థులకు ప్రేరణగా నిలిచినందుకు ఆమెను శాలువాతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్, లింగేశ్వర్, రిజ్వాన్, సదానందం, స్రవంతి, నాసియా, సృజన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## మంథనిలో కన్నుల పండువగా ముగిసిన కంటి వెలుగు

### - మున్సిపాలిటిలో 23,498మందికి కంటి పరీక్షలు

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటివెలుగు కార్యక్రమం మంథని మున్సి పాలిటీలో గత 65రోజులుగా వార్డుల వారీగా నిర్వహించగా గురువారంతో ముగిసింది. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని 13వార్డుల్లో 23, 498మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. వీరిలో 18సంవత్సరాలు పై బడినవారు 16, 347 మంది కాగా ఐస్క్రీన్డ్ పరీక్షలు చేయించుకున్న వారు 10,423మంది, రీడింగ్ గ్లాసులు పొందినవారు1,599 మంది ఉన్నారు. మంథనిమున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులో 5రోజుల పాటు 13వార్డులో ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా గత 5రోజుల నుండి పెంజరుకట్టవీధిలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి రిటైర్డు ఇంజనీర్ దాహాగం లింగన్న సిబ్బందికి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకరాదేవి, ఆప్తమిక్ ఆఫీసర్ సతీష్‌కుమార్, సూపర్‌వైజర్లు ఉమాదేవి, ఏఎన్ఎంలు రాధ, స్వప్న, శ్వేత,



లలిత, ఆశవర్కర్లు స్రవంతి, ఆర్ల స్వరూప, రమ, సంధ్యారాణి, రేవతి, రాధ, అనురాధ, శ్రీదేవి, మల్లీశ్వరి, లక్ష్మి, మానసతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను సత్కరించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్‌ను, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్‌ను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ కలిశారు. తిరుమల దేవస్థానం నుంచి తెప్పించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను,




## వీఓఏల సమ్మె నోటీసు అందజేత

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఇందిరమ్మ మండల సమాఖ్య కార్యాలయంలో వీఓఏల నిరసన సమ్మె నోటీసును గురువారం ఇన్‌రార్జి ఏపీఎం తుమ్మల శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఎంఆర్ఓ రాఘవేంద్రరావు, ఎస్సై పెర్సిస్‌కి సమ్మె నోటీసును ఇచ్చారు.




## నేడు తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా

### - పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నేడు జరుగుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ తెలిపారు. నెక్లెస్ రోడ్డులోని అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ముందుగా ఊరేగింపు ఉంటుందని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, దళితున్ని ముఖ్యమంత్రి చేయాలని, ఇండ్లు లేని దళితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, పరిశ్రమలు స్థాపించుకోవడానికి దళిత పారిశ్రామిక వేత్తలకు 10 కోట్ల రూపాయల సహాయం అందించాలని, పరిశ్రహాలకు భూములు, కరెంట్, నీటి సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయించిన 25వేల కోట్లలో 5వేల కోట్లు కూడా ఖర్చు కాలేదని, రాబోయే ఎన్నికల లోపు 25వేల కోట్లు ఖర్చు చేయాలని తదితర డిమాండ్లతో ఈ మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో టాస్క్ ముగింపు కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో టాస్క్ (తెలంగాణ అకాడమిక్ స్కిల్ ఫర్ నాలెడ్జీ) మూడు రోజు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో ఆర్.మహేష్ రావు కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్, గోల్ సెట్టింగ్, మైండ్ సెట్, స్టేజ్ ఫైటింగ్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి అన్ని రకాలైన నైపుణ్యాలతో కూడిన శిక్షన తీసుకొని భవిష్యత్‌లో అన్ని రకాలైన కాంపిటేటీవ్ ఎగ్జామ్స్ అర్హత సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ తదితరులున్నారు.

## ఘనంగా మార్గదర్శిలో గ్రాడ్యూయేషన్ డే

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గురువారం ఘనంగా గ్రాడ్యూయేషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు సత్కరించి, మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమం తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి,ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య**

**- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



**చందుర్తి, ప్రభాతవార్త :** అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. నాలుగు రోజుల నుండి అకాల వర్షాలతో చేతికి వచ్చిన వరిపంట, నువ్వులు, నేలరాలిన మామిడి కాయలు రాలిపోయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆరు నెలల నుండి ఎండనక వాననక రాత్రి అనక పగలనకా కష్టపడ్డ రైతుకు కన్నీళ్లే మిగిలాయన్నారు. పది రోజుల క్రితం వరి కోసి కుప్పలు పోస్తే ఈరోజు వరకు ప్రభుత్వం తూకం వేయడం లేదన్నారు. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా అన్నారు. ఇది రైతు ప్రభుత్వం కాదు రైతును మోసం చేసే ప్రభుత్వం అన్నారు. గత సంవత్సరం భారీ వర్షాలు కురిసి ఇసుకతో నేలమట్టమైనప్పుడు సర్వేల పేరుతో ప్రభుత్వం మోసం చేసిందని నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వాలు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎంతోకొంత సహాయం చేసిందన్నారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. ఫసల్ భీమా అమలు చేయడం లేదని, ఫసల్ భీమా ఉంటే రైతులకు నష్టపరిహారం వచ్చేదన్నారు. ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి సబ్సిడీ విత్తనాలు, రైతు పనిముట్లు, స్ప్రే డబ్బలు, చిన్న , సన్నకారు రైతుకు బోరు బావి మోటారు పూర్తి ఇవ్వడం మానేసిందన్నారు. సబ్సిడీ ఎత్తివేసారని, పక్కనే ఉన్న మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం రైతులకు 300 బోనస్ ఇస్తుందని, ఇక్కడి ప్రభుత్వం సినిమా హీరోలకు, భూస్వాములకు, మంత్రులకు, పెత్తందారులకు రైతుబంధు ఇస్తుందన్నారు. ఇక కౌలు రైతు జాడే లేదని, పంట నష్టపోయిన రైతుకు ఎకరాన 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి, ఉచితంగా ఎరువులు ఇవ్వాలి, ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి. వెంటనే తడిసిన ధాన్యాన్ని తూకం వేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ మజీద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ లచ్చన్న, రైతు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మ్యాదరి లక్ష్మిరాజం, మర్రి కృష్ణ, బత్తుల వసంతరావు, బత్తుల శ్రీను, పర్శరాములు, రైతులు పాల్గొన్నారు.

# రైతులు మనోధైర్యాన్ని కోల్పోవద్దు

**- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**- ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి, సారంపల్లి, లక్ష్మీపూర్, పాపయ్యపల్లి, తాడూరు గ్రామాలలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్య కొనుగోలు ఏంద్రాలను ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవదాస్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సమన్వయం పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రిక ఏసీఆర్‌ది అని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, ఫ్యాక్స్ డైరెక్టర్లు మిరాల భాస్కర్ యాదవ్, పన్యాల ప్రమీల, శ్రీధర్‌రావు, సర్పంచులు కొయ్యడ రమేష్, మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, నక్క రేవతి కొమురయ్య, సురభి సరిత నవీన్‌రావు, ఎంపిటిసిలు సిలివేరి ప్రసూన నర్సయ్య, గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, కుంటయ్య, దుర్గ ప్రసాద్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్, స్థానిక నాయకులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మెకు వెళ్తున్నాం.. సహకరించండి..

**- సర్పంచుల సహాయం కోరిన పంచాయతీ కార్యదర్శులు**



**చందుర్తి , ప్రభాతవార్త :** శుక్రవారం నుండి సమ్మెకు వెళ్తున్నాం సహకరించండి అంటూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల సర్పంచ్‌ల మద్దతు కోరారు. నాలుగు సంవత్సరాలుగా ఒప్పంద కార్యదర్శులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదంటూ పంచాయతీ కార్యదర్శులు గురువారం చందుర్తి మండల కేంద్రంలో సర్పంచ్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాంట్రాక్టుపై విధుల్లోకి తీసుకోవడం జరిగిందని మళ్లీ సంవత్సరం తమ ఉద్యోగాన్ని పెంచారని నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ తమను రెగ్యూలర్ చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తమను రెగ్యూలర్ చేసి తమకు ఉపాధి కల్పించాలని లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నుండి సమ్మెకు వెళ్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, రమేష్‌బాబు, కవిత సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే ఆదోగతే...

**- కొత్త బైపాస్‌లో కూడలి నిర్మాణం లేకపోవడంతో ప్రమాదాలు**

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :** రగుడు నుండి వెంకటాపూర్ వరకు నిర్మించిన 11 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు చంద్రంపేట నుండి కోనరావుపేట వెళ్లే ప్రధాన రహదారి ముష్టిపెల్లి వద్ద రెండు రోడ్లు కలిసి జంక్షన్ ఏర్పడుతుంది. బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగి వాహనాలు కూడా వెళ్తున్నాయి. అయితే ఈ బైపాస్ రోడ్డు నిర్మాణం 60 డిగ్రీల నుండి 240 డిగ్రీల కోణంలో క్రాస్ కావడంతో బైపాస్ మీదుగా ప్రయాణించే వాహనదారులు వేగంగా వెళ్లడంతో పాత రహదారి అయిన చంద్రంపేట నుండి కోనరావుపేట రోడ్డుపై వెళ్లే వాహనాలు ఢీకొడుతున్నారు. 150 ఫీట్ల జంక్షన్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా మున్సిపల్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో జంక్షన్ నిర్మాణం పనులు ఇప్పటి వరకు మొదలు కాలేదు. రైతులకు భూసేకరణ కోసం రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా భూసేకరణ చేపట్టలేదు. ఇట్టి జంక్షన్ నిర్మాణం వెంటనే చేపట్టి యాక్సిడెంట్లను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట మెడకు ఉరితాళ్లతో కాంగ్రెస్ యువజన నాయకుల వినూత్న నిరసన

**- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తంగళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ యువజన నాయకులు మెడకు ఉరితాళ్లతో బుధవారం వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయి అన్నదాతలు బోరున విలపిస్తుంటే అధికార ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పాల్సిన అధికార పార్టీ నాయకుల జాడెక్కడ అని ప్రశ్నించారు. ఓట్లకోసం రైతుల దగ్గరకు వచ్చే నాయకులు ఇప్పుడెందుకు పట్టించుకుంటలేరని మండిపడ్డారు. పార్టీ సమావేశాలకు సిరిసిల్ల పర్యటనకు వచ్చే మంత్రి కేటిఆర్‌కు రైతులు పడుతున్న బాధలు తెలియవా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ.10 వేల నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మాటిచ్చి మర్చిపోయాడన్నారు. మాటిచ్చి మరవడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాన రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి గడ్డం మధుకర్(చోటు), మనావ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్‌గౌడ్, బాలసాని శ్రీనివాస్, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ళ అభినయ్, పయ్యావుల శ్రీను, యోగి, శ్యామ్, శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మొదలైన ధాన్యం సేకరణ, తరలింపు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** పోతుగల్ సింగిల్విండో ఆధ్వర్యంలో మండలంలోని ఆవునూరు, కొండాపూర్, బదనకల్, మద్దికుంట, గన్నెవారిపల్లి, తుర్కపల్లి రామలక్ష్మణపల్లి, ఏడు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి లారీలలో తరలించడం మొదలైందని సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు పేర్కొన్నారు. అలాగే అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌ను కలిసి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపులో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వ సహకారంతో చివరి వడ్ల గింజ వరకు ధాన్యాన్ని సేకరిస్తామని తెలిపారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను నీరుగారుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

ఓదెల,ప్రభాతవార్త : ఓదెల మండలం సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం ప్రజా చైతన్య యాత్ర ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చేరుతుంది. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నటువంటి బిజేపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రజలకు పిలుపునిచ్చినారు. సీపీఐ జాతీయ పార్టీ పిలుపు మేరకు పల్లెపల్లెకు సీపీఐ పార్టీ ప్రజల వద్దకు సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ఓదెల మండలంలో కొనసాగుతుంద న్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో ఎంపీలు 61 స్థానాలతో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని ఒప్పించి జాతీయ ఉపాధి హామీ పథకం అలాగే సమాచార చట్టం హక్కును తీసుకువచ్చిన ఘనత సీపీఐ పార్టీదే అని అన్నారు. దీనిని ప్రజలు మార్చిపోవద్దని వారి పేర్కొన్నారు. దేశంలో సెక్యులర్ లౌకిక వాదం, రాజ్యాంగ పరిరక్షణకు, దేశంలో బిజేపి బీద వాడి కడుపు కొడుతూ కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దొచిస్తూ కార్పొరేట్ శక్తులకు తోత్తుఆ వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. మధ్యతరగతి ప్రజలను, నిరుద్యోగులను మోసంచేస్తూ కులమతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశంలో అలజడులు సృష్టిస్తున్న బిజేపి పై ప్రతి కార్యకర్త పోరాడి బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. మొన్నటికిమొన్న రాష్ట్రంలో బిజేపి నిర్వహించిన బహిరంగ సభలో కేంం్ర హోం శాఖ మంత్రి అమిత్ సా తెలంగాణలో అధికారం లోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తామని ప్రకటించాడు. కేంద్ర మంత్రి పదవిలో ఉంది ఇలాంటి వాక్యాలు చేయడం సిగ్గు చేటనీ, రాష్ట్రంలో బిజేపి ఏంపిలు కూడా ఆకాశమే హద్దుగా ప్రవర్తిస్తున్నాడని



ఈ ఆటలు ఇక ఎక్కడ సగనివ్వమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంతో సనిహిత్యంగా ఉంటు రాష్ట్రంలో నిరుపేదల ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని,రేషన్ కార్డులు మంజూరు చేయాలని,57 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి దళిత బందులో నిరుపేదలకు న్యాయం చేయాలని, పొడు భూములు ధరణి వెబ్సైడ్‌లో సవరణలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జగిత్యాల జిల్లా కార్యదర్శి సురేష్,సిరిసిల్ల కార్యదర్శి గుంటి వేణు,సిద్దిపేట కార్యదర్శి మంద పవన్,డిహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాల్లపల్లి లక్ష్మణ్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి,కొయ్యడ సృజన్‌కుమార్, మండల కార్యదర్శి కోడం స్వామి,మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి,మండల నాయకులు రంగు శంకర్,సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిలు సమ్మెట నాగేందర్,సూత్రాల స్వామి,పల్లె గట్టయ్య, సిరిశెట్టి రవీందర్‌గౌడ్,బహుదూర్ గొడుగు మల్లయ్య, శనగరపు మల్లయ్య, చెరుకు సమ్మయ్య,లైఫాసి మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు




ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండల కేంద్రంలోని అంగన్వాడీ 01 కేంద్రంలో గురువారం పిల్లలకు స్కూల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్యకళ హాజరై మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల పిల్లల అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం అభివృద్ధి నివేదిక కార్డులు,పెరుగుదల పర్యవేక్షణ, సంవత్సర నివేదిక ప్రోగ్రెస్ కార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయా,పిల్లలు,తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు హర్షణీయం

**సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మద్దతు ధర లేక అల్లాడుతున్న మొక్కజొన్న రైతులను ఆదుకొని పంటకు మద్దతు ధర కల్పించేందుకు సిఎం కెసిఆర్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వడం శుభపరిణామమని,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.పంట కోతల ప్రారంభంలో రూ.2500/- పలికిన మద్దతు ధర,ఇప్పుడు రూ.1600/- పడిపోవడం జరిగిందన్నారు.రైతుల విజ్ఞప్తి మేరకు,ఆదుకోవాలనే తలంపుతో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,రూ.1960/- మద్దతు ధర కల్పనతో మొక్కజొన్న కొనుగోలు చేయలని ఆదేశాలు జారీ చేయడం హర్షణీయం అన్నారు.రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ,రైతు సంక్షేమం,అభివృద్ధియే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న రైతు బాంధవుడు సిఎం కెసిఆర్‌కు,రైతు పక్షపాతి ప్రభుత్వం అయిన తెలంగాణ ప్రభుత్వానికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జగిత్యాల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయంతో 6.50 లక్షల ఎకరాలలో పండించిన మొక్కజోన్న రైతులకు ప్రయోజనం కలుగనుంది.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో జిపిఎఫ్ విభాగం ఏర్పాటు చేయాలి



పిఆర్టీయుటిఎస్ నాయకుల వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి జిపిఎఫ్ విభాగం ఏర్పాటు చేయాలని గురువారం జగిత్యాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (సిఈవో) రామానుజచార్యకు ప్రాతినిధ్యం చేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి విడిపడి ఏర్పడిన జగిత్యాల జిల్లా యందు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిపిఎఫ్ విభాగం లేకపోవడం వలన ఉద్యోగ,ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నందున,జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి జిపిఎఫ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని అలాగే కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి మన జగిత్యాల జిల్లాకు సంబంధించిన ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ అకౌంట్స్ లెడ్జర్‌లను తెప్పించి, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్,లోన్లు,ఫైనల్ పేమెంట్స్‌కు సంబంధించిన అన్ని అప్లికేషన్లను జగిత్యాల జిల్లాలోనే తీసుకోవాలని సిఈవోను కోరారు.దీనికి జిల్లా పరిషత్ సిఈవో రామానుజాచార్య సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో జిపిఎఫ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ బిజెపి ఆధ్వర్యంలో వినతి



ధర్మపురి, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో మండలంలోని రైతులు అధిక సంఖ్యలో తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిపంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని అలాగే మామిడి తోట విషయంలో ఒక ఎకరాకు 80 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు పంపించి నప్పటికీ కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో వరిధాన్యం తడిసిపోయిందని, తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎలాంటి కోత లేకుండా యదావిధిగా తూకం వేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెజ్జారపు లవణ్, సంగెపు గంగారాం, చంద్రశేఖర్, వైకుంఠం, నరేష్, శ్రీనివాస్, రమేష్, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ భరోసా సభను విజయవంతం చేయండి

రామడుగు ప్రభాతవార్త: వచ్చెనెల 7న హైద్రాబాద్‌లో జరిగే బిఎస్పీ అదినేత్రి మాయావతి భరోసా బహిరంగ సభకు అభిమానులు కార్యకర్తలు ప్రజలు వేలాది సంఖ్యలో హజరై సభను విజయవంతం చేయాలని బిఎస్పీ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అద్యక్షురాలు బుత్కూరి కాంత ఆద్వర్యంలో కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొంకటి శేఖర్ హజరై మాట్లాడుతూ వచ్చేనెల 7 హైద్రాబాద్‌లో బిఎస్పీ చీఫ్ మాయావతి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలోమొదటిసారిగా బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 33 మందిపార్లమెంట్ సభ్యులతో మొట్టమొదటి సరిగాపార్లమెంట్‌లో గొంతు వినిపించిన పార్టీ ఒక బిఎస్పీపార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేశారని 1200 మంది అమరుల త్యాగంను అవమానపరిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండపల్లి శ్రీకాంత్, నియోజకవర్గ ఉ పాధ్యాక్షులు మహ్మద్ షమీమ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి తిరుపతి, బిఎస్పీ పార్టీ మహిళా కన్వీనర్లు కవిత, రజిత, మండల ప్రధాన కార్యదర్శి నూనె సత్యం, కార్యదర్శి చేరుకు జనార్దన్, షానగర్ సెక్టర్ అద్యక్షులు కడపల శ్రీశైలం, వెదిరె సెక్టార్ అద్యక్షులు కాశీపాక తిరుపతి,వెలిచాల సెక్టార్ అద్యక్షులు కల్లెపల్లి రవి, పాల్గోన్నారు.

# బచ్‌పల్ ప్లేస్కూల్‌కు జాతీయ స్థాయి అవార్డు




జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని బచ్‌పన్ ప్లే స్కూల్‌కు ఈ అకాడమిక్ ఇయర్ కూడా జాతీయ స్థాయి రెండు విభాగాలలో అవార్డు వరించింది.జాతీయ స్థాయిలో ప్రీస్కూల్ విత్ బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,ఎమెర్జింగ్ ఫ్రాంచీస్డ్ ప్రీస్కూల్ ఇన్ ఇండియా కేటరిగిలో బచ్‌పన్ స్కూల్ అత్యుత్తమ ప్రతిభకు గాను ఈ అవార్డు ప్రధానం చేసినట్టు సిసిడిఎల్ఏ (ఎర్లీ చిల్డ్‌హూడ్ డెవలప్మెంట్ అండ్ లెర్నింగ్ అసోసియేషన్) సంస్థ ప్రతినిధులు తెలిపారు.గురువారం చెన్నైలో జరిగిన ఎర్లీ ఇయర్స్ ఎడ్యుకేటర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2023 సదస్సులో పాఠశాల కరెస్పాండంట్‌లు వెల్మ నవీన్‌రెడ్డి ,రాణిరెడ్డిలు అవార్డు అందుకున్నారు.ఈ అవార్డు పాఠశాల స్టాఫ్,స్టూడెంట్స్ తల్లిదండ్రుల సహాయంతోనే సాధ్యమైందని ఎప్పటికి తాము పాఠశాల పోషకులకు రుణపడి ఉంటామని,దీనితో తమ బాధ్యత మరింత పెరిగిందని,ప్రీస్కూల్ విభాగంలో అత్యుత్తమ సేవలు అందించడానికి యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని కరెస్పాండెంట్ నవీన్‌రెడ్డి ,జీవన్‌రెడ్డిలు తెలిపారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ నేతల ధర్నా

*రామడుగు ప్రభాతవార్త:*

అకాల వర్షాల మూలంగా పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో గురువారం కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పూర్తిగా వరి పంటలు మామిడితోటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతుకు ఎకరానికి యాభైవేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అరుగాలం శ్రమపడి రైతులు పంటలు పండిస్తే పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడం బాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటించి నెలరోజులు పూర్తి ఆవుతున్న రైతులకు నయాపైసా నష్టపరిహారం అందలేదని విమర్శించారు. ప్రభుత్వం ప్లీనరీ సమావేశాల పేరుతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం మానేసి రైతుల కోసం త్వరత్వరగా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు నాయకులు ఆందోళన చేస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకి చేసుకుని ఆందోళన విరమింపజేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, కాడే శంకర్, కోల రమేష్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరీష్, వెన్నం రాజమల్లయ్య, మహిళా రైతులు పాల్గోన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*రామడుగు ప్రభాతవార్త:*

మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్ యార్డులో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రామడుగు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మార్కెట్ కమిటి చైర్మెన్‌మామిడి తిరుపతి సర్పంచ్ పంజాల ప్రమీల వైస్



ఎంపిపి పూరెల్లగోపాల్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులు ఆధైర్య పడవద్దని ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందిస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకే తీసుకువచ్చిమద్దతు ధర పొందాలని తెఇపారు. రానున్న రోజుల్లో వర్షం పడే సూచనలు ఉన్నందున రైతులు ధాన్యాన్ని రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, గంట్ల రవీందర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎడవెల్లి కరుణపాపిరెడ్డి, డైరెక్టర్లు శనిగరపు అనిల్ కుమార్, కొలిపాక మల్లేశం, బత్తిని తిరుపతి, కొడిమ్యాల రాజేశం, గడ్డం మోహన్‌రావు, మచ్చ గంగయ్య, హరికృష్ణ, గోనేపల్లి లచ్చయ్య, మాజీ ఎంపిపి దుర్గం రాజేశం,సెక్రటరీ మల్లేశం రైతులు పాల్గోన్నారు.

# విచారణకు హాజరైన గురుకుల ప్రిన్సిపాల్

## వార్త కథనానికి అధికారుల స్పందన

*మానకొండూర్, ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లోని ఫుడ్ కమీషన్ కార్యాలయంలో గురువారం జరిగిన విచారణకు దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి హాజరైనట్లు ఫుడ్ కమీషన్ సభ్యులు తెలిపారు. మానకొండూర్ మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో విష జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులు పట్టించుకుని అధికారులు..అనే..ప్రభాతవార్త లో మార్చి 9న ప్రచురించబడింది. ప్రభాతవార్త కథనానికి స్పందించిన రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ దేవంపల్లి గురుకులను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల విష జ్వరాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పట్ల, పరిశుభ్రతపై విచారణ చేపట్టి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌కు నివేదిక అందించారు. రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌కి అందిన నివేదిక ఆధారంగా గురుకుల జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మి, దేవంపల్లి గురుకుల పాఠశాల శ్రీనివాస్‌రెడ్డి ని విచారణకు హాజరుకావాలని ఫుడ్ కమీషన్ చైర్మన్ ఆదేశించారు. ఫుడ్ కమీషన్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో జరిగిన రెండు రోజులు విచారణకు జాయింట్ సెక్రటరీ, దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ ఫుడ్ కమీషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, ఓరుగంటి ఆనంద్ ఎదుట హాజరయ్యారు. దేవంపల్లి గురుకులంలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులపై విచారణ చేపట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఫుడ్ కమీషన్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి గురుకుల జాయింట్ సెక్రటరీకి ఆదేశించారు. విద్యార్థుల పక్షాన అధికారులను కదిలించిన ప్రభాతవార్త యజమాన్యానికి గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యావాదాలు తెలిపారు. దేవంపల్లి గురుకులంలో బాధ్యులపై మే 4తేదీ వరకు చర్యలు తీసుకొని నివేధికను అందించాలని ఫుడ్ కమీషన్ చైర్మన్ ఆదేశించినట్లు సమాచారం.



# కోండ్ర మల్లారెడ్డి విగ్రహానికి ఘన నివాళి

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండ్ర మల్లారెడ్డి 13వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుర్రాల రాజేంధర్‌రెడ్డి మాట్లాడుతూ సారంగాపూర్‌లో మల్లారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఒక నుండి సారంగాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. 33 సంవత్సరాలు సర్పంచ్‌గా,నాలుగు సార్లు విండో



చైర్మన్‌గా,రెండు సార్లు దుబ్బరాజన్న ఆలయ చైర్మన్‌గా,ఎల్‌ఎంబి బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంతోపాటు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మల్లారెడ్డి బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు.సారంగాపూర్‌ను మండలంగా ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన కృషి ఏనాడు మరిచిపోలేనిదని అన్నారు.అనంతరం మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలూరి గంగారెడ్డి,రామడుగు రవి,మాజీ సర్పంచ్ న్యారబోయిన గంగాధర్,మాజీ ఎంపిటిసి సభ్యుడు మానాల లక్ష్మణ్,మాజీ వైస్ ఎంపిపి కోండ్ర రాంచంద్రారెడ్డి,నాయకులు మాలెపు సుధాకర్,పురుమల్ల లక్ష్మారెడ్డి,కొక్కు గంగారాం,కాలగిరి గంగారెడ్డి,ఎదులాపురం లింగయ్య,ఏలేటి లక్ష్మారెడ్డి, చాతరాసి ధర్మయ్య,లక్ష్మిరాజం,నలువాల రాజయ్య,భీమయ్య పాల్గొన్నారు.

# 5 సంవత్సరాల లోపు పిల్లలని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలి

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 27:*

5 సంవత్సరా లలోపు పిల్లలనీ అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సీడీపీవో గందం పద్మావతి అన్నారు. గురువారం అనుముల ప్రాజెక్టు పరిధిలోని పంగవానికుంటతండా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ద్వారా ప్రీ స్కూల్ విద్య అతి ముఖ్యమైనదని, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పునాదని, ఈసేవ ద్వారానే ఏర్పడుతుందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలనీ అంగన్‌వాడీ కేంద్రానికి పంపించడం దాక్వారా పిల్లల సమగ్ర వికాసం, శారీరక, సాంఘీక, మానసిక సృజనాత్మకత ఉద్వేగ అభివృద్ధి, బాషాభివృద్ధి ఇవన్నీ అంగన్‌వాడీలో నిర్వహించే ప్రీ స్కూల్ విద్య



ద్వారా పిల్లలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.రమాదేవి, ఏడబ్ల్యూటీ ఎన్.సునీత, జ్యోతి, ఏడబ్ల్యూహెచ్ కమల, పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికి నాంది పలకాలి

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

మేడే అంటే ప్రపంచ కార్మికుల పండుగ అని ఒక చారిత్రాత్మక విశిష్టత సంతరించుకుంది. మేడే అని వేతనాల కోసం, 8 గంటల పనిదినాల కోసం దోపిడిపై ఎదురు తిరిగి పోరాడిన ఎందరో కార్మికులు నేలకొరిగిన రోజు. ఇప్పటికీ కార్మిక హక్కులను హరించే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై మరో పోరాటానికి నాంది పలకాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. హుజూర్‌నగర్‌లో మున్సిపల్ కార్మికుల ముఖ్య సమావేశంలో రోషపతి మాట్లాడుతూ ఈనాడు పెరుగుతున్న నిత్యావసర ధరలకనుగుణంగా కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కే ం ద్ర ప్రభుత్వం చట్టాల సవరణపేరుతో కార్మిక చట్టాల్ని రద్దు చేసేదానిపై పోరాటం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించాలని వివిధ డిమాండ్లతో మే 1వ తేదీన కార్మికులు పెద్ద ఎత్తున



పాల్గొని విజయవంతం చేయాలని, అన్ని రంగాల కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కష్టాల ముత్తమ్మ, మెరుగ దుర్గారావు, కష్టాల సైదులు, రవికుమార్, పద్మ, కోటమ్మ, రామయ్య, దేవకర్ణ, వెంకన్న, తచంద్రకళ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుకు విశేష స్పందన

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

పట్టణంలోని వివిఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌వో నిరంజన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్య క్రమానికి పల్లె, పట్టణాలలో మంచి స్పందన లభిస్తుందని అన్నారు. శిబిరంనందు గుర్తించబడిన వారికి ఆర్డర్ తీసుకొని కళ్లజోళ్లను ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటికి సకాలంలో అందించాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, సబ్ యూనిట్ అధికారి అంజయ్య, ఆప్తొమె ట్రిక్ శ్రీనివాస్, క్యాంప్ సూపర్‌వైజర్లు రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, లలిత, పావని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీకాంత్

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇంజమూరి శ్రీకాంత్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి, సహకార సంఘ డైరెక్టర్ చిన రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జంగిలి

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గిరీశంకు డాక్టరేట్ ప్రధానం



తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన తెల్జరి గిరీశం(సతీష్ యాదవ్)కు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగులో డాక్టరేట్ ప్రకటించింది. విశ్రాంతి ఆచార్యులు డాక్టర్ ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో తప్పట గుళ్ళు యాదవ సాహిత్యం, సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసినందున డాక్టరేట్‌ను అందుకున్నారు. 2009లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల నుండి ఎంఏ తెలుగు పూర్తి చేసి గిరీశం అదే విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాసిం, పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ సూర్య ధనంజయ, పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ సాగి కమలాకర్ శర్మ, ఆచార్య వారిజారాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ అందుకున్న గిరీశంలో మాతృమూర్తి అన్నమ్మ, అమ్ము సుశీల, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ నామసాని సత్యనారాయణ అభినందించారు. తిరుమలాపురం గ్రామానికి గర్వ కారణమని ప్రశంసించారు.

# అకాల వర్షాలతో నష్టపోకుండా రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెయ్యాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
మండలంలోని ఆలీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు ఏర్పాటు చేయాలని, గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని, ఎక్కువ కాంటలను ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో చరవానిలో మాట్లాడి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,



మండల అధ్యక్షుడు చొక్కా రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు సురకంటి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేణికుంటలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ బాలమణి, రేణికుంట గ్రామసర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని, ఆ ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, వార్డు సభ్యులు కొన్యాల వెంకటరెడ్డి, గొర్రె ఆంజనేయులు, కడవెరుగు లలిత, ఐరేని కనకమ్మ, కర్రె శ్రీలత, బూర్గు రాణి, ఆడెపు వెంకటేష్, కోరే కృష్ణ, మద్రుగళ్ల లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరు పవన్‌కుమార్, డాక్టర్ భరత్‌కుమార్, వైద్య సిబ్బంది, గ్రామపెద్దలు బోళ్ల పాపిరెడ్డి, కోరే వీరయ్య, బూరుగు చంద్రారెడ్డి, నక్క మల్లయ్య, బూరుగు బుచ్చిరెడ్డి, కేవీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యామిని, ఒప్టోమెట్రిస్ట్ ప్రతిభ రాణి, డీఈఓ అనూష, ఎఎన్ఎం ఉర్మిల, అనిత, ఏఎస్‌హెచ్ఏఎస్ కరుణ, రేణుక, విజయ, జయ, కృష్ణలీల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పొట్టిమర్రి కాలనీలో గడప గడపకి వాటర్ క్యాన్ల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని పొట్టిమర్రి కాలనీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో గురువారం గ్రామంలో ప్రతి వాడలో గడప గడపకి తిరిగి రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టిమర్రి కాలనిలో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వాటర్ క్యాన్ల పంపిణీ చేసి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి రమేష్, నేత ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, కటకం గణేష్, నేత బల్ల యదేష్, నేత గోలి కిరణ్, నేత చల్లూరు చిన్న పోచయ్య, కటకం శివ, నేత బల్ల మహేష్, నేత చల్లూరు భాను, చల్లూరు బన్నీ, గంగ శివలు వాడ వడాలా ఇంటి ఇంటికి వాటర్ క్యాన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం సోమవారం గ్రామానికి చెందిన మాటూరి శివ రాజా మృతి చెందగా ఆ కుటుంబానికి గురువారం బీర్ల ఐలయ్య సహాయంతో వారికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలం జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నారెడ్డి కమలాకర్‌రెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, జంగ యాదగిరి, జంగ యాదగిరి, శీలం రామ్‌రెడ్డి, రాజమల్లయ్య, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయానలి కోరుతూ గురువారం 261వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. చల్లురి చిన్న పోచయ్య, సిస శ్రీపతి, బల్ల మహేష్, బల్ల నరహరి, గంగ శివ, కటకం ప్రశాంత్, బల్ల మహేష్, బండరీ రాజు, శ్యామల భాస్కర్, కలకుంట్ల కొమురయ్య, రసమల్ల శ్రీశైలం, గట్టు సుదర్శన్, గోళి కిరణ్, కటకం నగేష్, కటకం గణేష్, తుంగ బలరాజు, కటకం శివ, గణపురం నర్సింహులు, బీరు వెంకటేశం, కొమ్ముశెట్టి సురేష్, లెల్లెపటి పాపిరెడ్డి, సాధు కిరణ్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జేఏసీ) అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

# మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో మరణించిన సంగీ మల్లయ్యకి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అసెంబ్లీ ప్రబారి ఏసిరెడ్డి రాజేశేఖర్ రెడ్డి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు రేగొండ మాధవులు, కర్రి శ్రీశైలం, పబ్బోజు శ్రీధర్, బూరుగు దయాకర్‌రెడ్డి, ఆడపు బాలకృష్ణ, భోగ కృష్ణ, ఐరన్ సంతోష్, సంఘీ యాదగిరి, బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.రాములు, నక్కల గణేష్, కుమ్మనబోయిన గణేష్, పబ్బతి మహేష్, నక్కల కార్తీక్ మచ్చ గిరి, నర్సింగ్ గోపి, మహేష్,సంగం చింటూ పవన్, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

# మర్రూర్ గ్రామంలో పర్యటించిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



ఉపాధి హామీ పని జరుగు ప్రదేశానికి వెళ్ళి కూలీలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకొని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ నర్సరీని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఇటీవల తన నిధుల నుండి మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించి ఇటీవల గుండెపోటుతో మరణించిన నడ్డి దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మి, గ్రామ సర్పంచ్ వలిశెట్టి స్వప్న శ్యాంసుందర్, కార్యదర్శి జగన్, పీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, భీమనపల్లి సతీష్, డిజెరాజు, పుట్ట భాస్కర్, జానకీ రాములు, నక్కల గణేష్, కుమ్మనబోయిన గణేష్, పబ్బతి మహేష్, నక్కల కార్తీక్ మచ్చ గిరి, నర్సింగ్ గోపి, మహేష్,సంగం చింటూ పవన్, బిజిఆర్ సైన్యం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రెండవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్మీడియెట్ పొలిటికల్ సైన్స్ పరీక్షకు 9 పరీక్షా కేంద్రాల్లో 1768 మందికి గాను 1503 మంది హాజరు కాగా 265 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. అదే విధంగా పదవ తరగతి ఉర్దూ పరీక్షకు ఆరు సెంటర్లలో 95 మందికి గాను 71 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మిర్యాలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, బకల్వాడ పాఠశాల పరీక్షా కేంద్రం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను డీఈవో భిక్షపతి, తొమ్మిది పరీక్షా కేంద్రాలను ప్లయింగ్ సా ్క్వడ్ బృందాలు పరిశీలించాయి.

# 29న జరిగే మహనీయుల జయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

రాజాపేట ప్రభాతవార్త:



ఈనెల 29న శనివారం రోజు సాయంత్రం 5 గంటలకు రాజాపేట అంగడి బజార్‌లో జరిగే మహనీయుల ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని మహనీయుల ఉత్సవ కమిటీ సెక్రటరీ జనరల్ ఇంజ మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయవలసిందింగా కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు జూకంటి ప్రవీణ్ కుమార్, రామ్ గొల్ల శ్రీనివాస్, ఎర్రగోకుల నాగార్జున, మోత్కుపల్లి నవీన్‌కుమార్, పెద్దోళ్ళ సమ్మయ్య, వెంకటాపురం అశోక్, కొలిపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని నిరసన ర్యాలీ

**- జిల్లా కలెక్టర్‌కు వినతి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. హక్కుల సాధన క ఓసం పంచాయతీ కార్యదర్శులు రోడ్డెక్కారు. గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద గల అంబేద్కర్ చౌరస్తా నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణకు జిల్లా పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్ల అమలు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి చేర్చాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.హరిబాబు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడివల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి ముడిగాల పరుశరాం మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న జెపిఎస్‌లను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పంచాయతీ రాజ్‌శాఖ నుంచి తెలంగాణకు ఉత్తమ అవార్డులు రావడంలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ నాలుగేండ్లవుతున్న తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో జారీ చేయకుండా కాలయాపన చేస్తోందని అన్నారు. ఈ నెల 28 వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కం భాను ప్రసాద్, హమీద్ పాషా, ఎ.సునీత, టి.సోనియా, అసోసియేట్ ప్రెసిడెంట్లు ఎం.వేణుగోపాల్, ఆర్.రామక్రిష్ణ, కోశాధికారులు అమ్జద్ పాషా, ఎం.నరేష్, సంయుక్త కార్యదర్శులు బి.క్రిష్ణ, సిహెచ్.తిరుపతి, పి.సతీష్, టి.కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి.రాధ, సి.రాకేష్, బి.రాజేందర్, డి.సురేందర్, ప్రచార కార్యదర్శులు కె.అశోక్, కె.అభిజిత్, ఎస్.భాస్కర్, బి.వికాస్, అడ్వైజర్ అనిల్ రెడ్డి తదితరులున్నారు.

# రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించండి

**- మంత్రి ఎర్రబెల్లికి ఎమ్మెల్యే కోరుకంటి వినతి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి అందజేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. రామగుండం నియోజక వర్గంలో వర్షాలతో దెబ్బ తిన్న రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంతోపాటు ఎల్కలపల్లి, గుంటూరుపల్లి ప్రధాన రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే...:** రామగుండం నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆహ్వానించారు. గురువారం తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి ఆహ్వానించగా, వస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# బాల్యంలో పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం

**- జిల్లా సంక్షేమ అధికారి సబిత**




**కరీంనగర్ ప్రభాతవార్త:** బాల్య దశలో పాఠశాలకు పూర్వం అంగన్వాడీ కేంద్రాల్లో నేర్పించే పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు. నగరంలోని సవరన్ స్ట్రీట్ సెక్టార్ పరిధిలో మహిళా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సింధు భవన్‌లో గురువారం ప్రీస్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. కరీంనగర్ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 21 అంగన్వాడీ కేంద్రాల చిన్నారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ.. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమో వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎల్‌కేజీ, యుకేజీ విద్య అందించడంతోపాటు పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నామని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక, భాషాభివృద్ధి, సృజనాత్మకతతోపాటు సంపూర్ణ అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాలలోని సాధ్యమవుతుందని అన్నారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, వారికి అంగన్వాడీలో అందించే బాలామృతం ఎంతో ముఖ్యమని చెప్పారు. ప్రీ స్కూల్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ప్రీ హౌస్, ముగులు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నక్క పద్మ, సిడిపిఓ ఉమారాణి, సఖి అడ్మిన్ లక్ష్మి, డిసిపిఓ శాంత, సూపర్వైజర్ కోలా అరుణ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, శైలజ, యాన్సన్ భరత్, పడమటింటి సంతోష్, వాసాల అఖిల పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమ్యానాయక్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ తంగళపల్లి మండలం నేరెళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. నగటు నాణ్యత ప్రమాణాలు ప్రకారం ధాన్యాన్ని రైతులు శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తెస్తే కొనుగోళ్ల వేగంగా జరుగుతాయన్నారు. రైతులు ఇందుకు సహకరించాలని కోరారు. కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని సాధ్యమైనంత వేగంగా రైస్‌మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వహణ జిల్లాల కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ తంగళపల్లిలోని సప్తగిరి రైస్‌మిల్‌ను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వాహనంలో రైస్‌మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లు యజమానులు అన్లోడింగ్ చేసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులెవ్వరు అధైర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటుందని అన్నారు.

# కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి

**- అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కఠోరమైన దీక్షతో దివి నుండి భువికి** గంగను రప్పించిన భగీరథ మహర్షి అని అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్ తెలిపారు.గురువారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలో భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుండి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని అన్నారు.చారిత్రక పురుషుల,సంఘ సంస్కర్తల,మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప సంప్రదాయమని,ఆయా వర్గాలకు ఆత్మగౌరవ సూచిక అన్నారు.సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దిక్సూచిగా నిలవడం గర్వకారణమన్నారు.ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికబద్ధంగా బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగుతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, బీసీ సంఘాల నాయకులు హరి అశోక్‌కుమార్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం రూ.3.59 కోట్లు

# సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం రూ.3 కోట్ల 59 లక్షలు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గురువారం ఫోన్‌ద్వారా ప్రభాతవార్తతో మాట్లాడుతూ వివిధ గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనుల కోసం ఇట్టి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. నక్కలపేట నుండి ఓడెల నక్కల చెరువుకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం 140.25 లక్షలు, తీగల ధర్మారం నుండి దుబ్బయ్యపల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.120 లక్షలు, రాజారాం నుండి దుబ్బయ్యగూడెం బీటీ రోడ్డు నిర్మాణం కోసం 99 లక్షలు నిధులు మంజూరైనట్లు మంత్రి తెలిపారు.

# లక్ష్య సాధనకు..మహర్షి భగీరథుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** లక్ష్య నిర్దేశంతో చేసే ప్రయత్నంలోనైన విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో వెనుకబడిన సంక్షేమ శాఖ అధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహీనయిల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎవో గంగయ్య, అధికారిణి సంపూర్ణ పాల్గొన్నారు.